తిరిగి సంచార జీవనంలోకి.....

మా పర్యటన మొదలుపెట్టిన మూడో రోజది. ఉదయం 10 గంటల వేళ. ఉన్నట్టుండి మా మకాం ముందు నుంచి జనం పరుగులు పరుగులుగా వెళ్లసాగారు. పురుషుల భుజాలపై సామాన్లతో నిండిన కావిళ్లు, మహిళల సంకల్లో పిల్లలూ, నెత్తిన మూటలూ. కొందరి నెత్తిమీద అప్పుడే వండిన అన్నం గిన్నెలు. తమ తల్లుల వెనుకో, తండ్రుల వెనుకో పరుగు పరుగున నడుస్తున్న చిన్న పిల్లల నెత్తిన సహితం వాళ్లు మోయగల్గిన బరువులు. ఇంతలో తండ్రి వెనుకాల గార నూనె సీసా పట్టుకొని నడుస్తోన్న ఓ పాప తండ్రి నడకనందుకోలేక ఆగిపోయి ఏడుపును లంకించుకుంది.

'ఏమయింది దాదా? మళ్లీ ఎక్కడికి పోతున్నారు?' అడిగింది వాళ్లను ఆగమన్నట్టు సైగ చేస్తూ కామ్రేడ్ కన్ని.

ఒక్క క్షణం ఆగి కావడిని భుజం మార్చుకుంటూ తమ మకాంకు కొంచెం దూరంలో బాగా ఫైరింగ్ జరుగుతోందనీ అందుకే మకాం ఖాళీ చేసి వెళ్తున్నామనీ చెప్పాడు ఒక దాద. అప్పటికే మా డేరాను దాటేసిన వాళ్లు ఆగకుండా వెళ్తూనే వున్నారు.

అందరినీ ఆగమని కేకవేస్తూ, 'ఏ వైపు నుంచి జరుగుతోంది? ఎంత దూరం నుంచి జరుగుతోంది? సరిగా విన్నారా?' అని ప్రశ్నించిందామె అందరినీ ఉద్దేశించి.

వాళ్ల మకాంకు పది నిమిషాల దూరంలో ఫైరింగ్ జరుగుతోందని చెప్పారు. అందరూ విన్నామంటే విన్నామన్నారు.

వారిని మా మకాంకు దగ్గర్లో ఆగమని చెప్పి, కొందరు మిలీషియా కామ్రేడ్స్‌ను సమాచారం కనుక్కొని రమ్మని పంపిందామె. వారితోపాటు ఫైరింగ్ విన్నామని చెప్పిన ఇద్దరు దాదల్నీ కూడా పంపింది.

ఓ గంట గడిచిన తర్వాత వారు తిరిగి వచ్చారు. "ఫైరింగ్ లేదు, ఏం లేదు. ఉరుముల శబ్ధం విని ఫైరింగనుకున్నాం" సిగ్గు మిళితమైన చిరునవ్వుతో చెప్పాడొక దాద.

వారూ, మేమూ కల్సి నవ్వుకున్నాం. ప్రస్తుతం డి.కెలో నెలకొని వున్న పరిస్థితుల నుండి విడదీసి చూస్తే ఈ సంఘటన ఎంతో హాస్యాస్పదమైనది. కానీ ప్రకృతి నాడిని పట్టుకోగల్గిన

పచ్చని బతుకులపై నిప్పయి కురుస్తున్న రాజ్యం

(సల్వాజుడూం తీరుతెన్నులపై ఒక పరిశీలన)

బి.డి. దమయంతి

ఒక మనవి

నేను ఉద్యమావసరాల రీత్యా 2006 జనవరిలో దండకారణ్యం (డి.కె)కు వెళ్లాను. నేను వెళ్లేనాటికి పశ్చిమ్ బస్తర్ డివిజన్‌లో సల్వాజుడూం బెడద ఉధృతంగా వుంది. నేను వెళ్లిన తర్వాతే - జనవరి నెలలోనే దక్షిణ బస్తర్ డివిజన్‌లో సల్వాజుడూం మొదలైంది. మా పనిలో భాగంగా జూలై వరకు దక్షిణ బస్తర్‌లోనే వున్న నాకు రోజూ సల్వాజుడూం గురించి వింటున్న క్రమంలో సల్వాజుడూం బాధితులను కలువాలనీ, వారి బాధలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనీ, వాళ్లు జుడూంను ఎదుర్కొంటున్న తీరును స్వయంగా చూడాలని బలంగా అనిపించింది. నా కోరికను ఇక్కడి డివిజన్ పార్టీతో ప్రస్తావిస్తే ఆ పార్టీ వెంటనే నేను బాధితులను కలిసే ఏర్పాటు చేసింది. అందులో భాగంగా కోంట దళం మొత్తాన్ని నాకు సహాయంగా వుండే ఏర్పాటు చేసింది. అప్పుడు ఈ దళానికి కామ్రేడ్ కన్ని కమాండర్‌గా వ్యవహరిస్తూ వుండింది. ఈ దళమే కాకుండా ఇదే ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధి బాధ్యతల్లో వున్న కామ్రేడ్ శాంతక్క కూడా నాకు సహాయంగా వుండింది. కోంట ప్రాంతంలో సల్వాజుడూం విధ్వంసానికి గురైన పది గ్రామాల్లో మేం తిరిగాం.

నేను ఇక్కడ జరుగుతున్న సల్వాజుడూం విధ్వంసాన్ని గానీ, ఇక్కడి ఉద్యమ స్థితిగతినిగానీ, ఉద్యమంలో ప్రజల పాత్రను గానీ సమగ్రంగా చిత్రించే ప్రయత్నం చేయడంలేదు. దండకారణ్య ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం లేని నాకు అది అసాధ్యమైన విషయం కూడా. ఒక వారం రోజుల పర్యటనలో కేవలం ఒక పది గ్రామాల పరిధిలో నేను చూడగలిగిన, తెల్సుకోగల్గిన, అర్థం చేసుకోగల్గిన విషయాలను ఆధారం చేసుకొని చేసిన రచన ఇది. ఈ పది గ్రామాల పరిధిలో జరిగిన సల్వాజుడూం విధ్వంసాన్నయినా, ప్రజల ప్రతిఘటననైనా వాళ్ల భావోద్వేగాలనైనా సమగ్రంగా చిత్రించగల్గానని నేను ఎంతమాత్రమూ భావించడం లేదు. ఇక్కడ నేను చెప్పగలిగినదానికంటే అనేక రెట్ల విధ్వంసం జరిగింది. ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలూ, వాళ్లను నగ్నంగా చేసి అవమానించడం, చంటి బిడ్డల తల్లుల పాలు పిండించి అవమానించడం వంటి హేయమైన చర్యలు ఈ ప్రాంతంలో జరిగాయి. ఈ గ్రామాల్లోనూ జరిగాయి. అయితే ఒక అపరిచితురాలితో అదీ కొన్ని గంటల సంభాషణలో వాళ్ల బాధలన్నీ చెప్పుకోకపోవచ్చు. అందులోనూ ఆదివాసీ ప్రజానీకం ఎదుటివాళ్ల పట్ల ఎంతో విశ్వాసం కుదురితేగానీ మనసు విప్పి మాట్లాడరని విన్నాను. అందుకే ఇదొక సమగ్ర చిత్రణ

కాదు. ఇది సల్వాజుడూం గురించిన ఒక అంచనా కాదు. సల్వాజుడూం ఇక్కడి ప్రజానీకపు జీవితాలపై వేస్తున్న ప్రభావాన్నీ, దాన్ని ప్రజలు ఎదుర్కొంటున్న తీరును కొన్ని కోణాల్లో, అదీ రేఖామాత్రంగా చెప్పగలిగిన రచనగా దీన్ని అర్థం చేసుకుంటారని భావిస్తూ.......

- బి.డి. దమయంతి

అసభ్యంగా మాట్లాడారట. అప్పటికే పెళ్లయిన ఆమెను క్యాంపులో ఒక సల్వాజుడూం గూండా పెళ్లి చేసుకున్నాడు.

అలా ఫిబ్రవరి 4వ తేదీన చావు భయంతో పరుగులు పెట్టి తమ వూరి నుండి బయటపడ్డ వీరు ఆ తర్వాత రెండు నెలలు అడవిలో చెట్ల కిందనే కాలం గడిపారు. ఆ తర్వాత చిన్న చిన్న పాకలు వేసుకున్నారు. ఒక్క పాకలో మూడేసి, నాలుగేసి కుటుంబాలు తలదాచుకుంటున్నాయి. ఇప్పుడక్కడికి కూడా జుడూం గూండాలు వచ్చేస్తున్నారని భావించి పరుగులు పెడ్తున్నారు.

వారు పొందిన భయానకమైన అనుభవాలు వారిని వెంటాడుతూ, కలవరపెడ్తుంటే ఉరుముల శబ్దాన్ని కాల్పుల శబ్దం అనుకోవడంలో ఆశ్చర్యం ఏముంది? తమ ప్రాణాలను, తమ బిడ్డల ప్రాణాలనూ కాపాడుకోవడానికి పరుగులు పెట్టడంలో ఆశ్చర్యం ఏముంది?

ఇలా పరుగులు పెడ్తున్నవారు ఒక్క నీలంమడుగు గ్రామస్తులే కాదు!

మేం సల్వాజుడూం దాడికి గురైన ప్రాంతానికి ఇంకా చేరుకోక ముందే మాకు సల్వాజుడూం బాధితులు ఎదురవడం మొదలైంది. మాకు మార్గ మధ్యంలో బండడు అనే గ్రామం తారసపడింది. ముందే నిర్ణయించుకున్న దాని ప్రకారం మేం అక్కడ ఆగిపోయాం. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకొని అన్నం తిని వెళ్లాలనుకున్నాం. మేం వెళ్లేప్పటికి ఊరంతా సందడి సందడిగా వుంది. ఏంటి విశేషం అనడిగితే 'సట్టి ' చేస్తున్నాం అని చెప్పారు. అంటే ఏంటని నేను మా టీం సభ్యులను అడిగాను. వాళ్లు చెప్పిన దాన్ని బట్టి పిల్లలకు పేరు పెట్టడం వంటి వేడుకని నాకు అర్థం అయింది. అలసిపోయి వుండడంతో మేమంతా ఒక ఇంటి వద్ద చింత చెట్టు కింద వేసిన మంచాల్లో కూలబడిపోయాం. మా చుట్టూ చేరిన వారితో అదీ ఇదీ మాట్లాడే క్రమంలో, సల్వాజుడూం దాడికి గురైన కొత్త చెరువు గ్రామస్తులు ఆ వూర్లో ఉన్నారని తెల్సింది. మేం వాళ్లందరినీ ఒకచోటికి చేర్చి మాట్లాడాం.

కొత్త చెరువు గ్రామంపై రెండుసార్లు జుడూం దాడి జరిగింది. ఈ వూర్లో 50 ఇండ్లు వుండేవి. అన్నింటినీ కాల్చేశారు. మడకం అడమాల్ (60), మడకం దేవాల్ (20), మాడివి బుద్రాల్ (20) అనే ముగ్గురు వ్యక్తుల్ని కాల్చి చంపారు.

మాడివి చెన్న (60), కొత్యాల్ (60) అనే వృద్ధులను పొడిచి హింసించి గాయపర్చారు. దూలె అనే 20 ఏళ్ల కె.ఎ.ఎం.ఎస్ కార్యకర్తను ఎత్తుకుపోయారు. ఈ బీభత్సకాండకు భీతిల్లిన

ఈ అడవి తల్లి బిడ్డలు ఉరుముల శబ్దాన్ని ఫైరింగని భ్రమించి, ప్రాణభయంతో పరిగెత్తడం వెనుక వారు పొందిన భయానకమైన అనుభవాలున్నాయి.

ఇప్పుడు ప్రాణభయంతో పరుగులు తీసిన వీరంతా నీలంమడుగు గ్రామస్తులు. వ్యాకరణ దోషం లేకుండా ఈ వాక్యాన్ని చెప్పుకోవాలంటే - ఇప్పుడు ప్రాణభయంతో పరుగులు తీసిన వీరంతా 'ఒకప్పుడు' నీలంమడుగు గ్రామస్తులు. ఒకప్పుడు నీలం మడుగు గ్రామస్తులైన వారు ఇప్పుడు ఎందుకు కాకుండా పోయారు అంటే, నీలంమడుగు అనే గ్రామమే ఇప్పుడు లేకుండా పోయింది కనుక. 2006, ఫిబ్రవరి 4వ తేదీన నీలం మడుగు గ్రామస్తులు తమ ఊరిని పోగొట్టుకున్నారు. వారెక్కడా పారేసుకోలేదు తమ వూరిని. తమ ఊరి నుండే వారే బలవంతంగా చెట్టుకొకరూ, పుట్టకొకరూ తల్లనకా, పిల్లనకా, ముసలనకా, ముతకనకా విసిరేయబడ్డారు.

ఎప్పటిలాగే ఆ రోజూ తెలతెలవారుతుండగానే వూరు నిద్రలేచింది. అయితే ఎప్పటిలా వాకిళ్లూడ్చుకోవడం, నీళ్లు తెచ్చుకోవడం, వడ్లు దంచడం, పొయ్యి రాజేయడం, గూళ్ల నుంచి కోళ్లను వదిలేయడం, పందుల్ని తరమడం, గొడ్లూ మేకల కట్లు విప్పడం ఇలా సాగలేదు వారి ప్రభాత కాలం. రాజే అనే 16 ఏళ్ల అమ్మాయి సెంట్రీ చేయడం కోసం ఇంటి నుండి బయల్దేరి వెళ్తూ పోలీసుల్ని చూసింది. (గ్రామాల రక్షణ కోసం అన్ని గ్రామాల్లోనూ సెంట్రీలుండడం ఇక్కడ సాధారణ విషయమే.) అయితే పోలీసులు సెంట్రీ పోస్ట్ వైపు నుంచిగాక మరోవైపు నుండి రావడం వల్ల సెంట్రీ వాళ్లు చూడలేదు. మొదటగా చూసిన రాజే వెంటనే వెనక్కి పరిగెత్తుకుంటూ వచ్చి పోలీసులొస్తున్నారని అరిచి చెప్పింది. అంతే నిద్ర కళ్లు నలుముకుంటున్న వూరు ఉలిక్కిపడి దిగ్గున లేచింది. అయితే కొద్దిమంది మాత్రమే పారిపోగల్గారు. ఆ సమయానికి రాజే కాళ్లకున్న ప్లాస్టిక్ బూట్లను తీసి విసిరేసి(బూట్లు వుంటే దళ సభ్యురాలు అనుకుంటారనే భయంతో) అడవిలోకి పారిపోగల్గింది. కానీ చాలా మంది దొరికిపోయారు. దొరికిన వాళ్లను దొరికినట్టుగా విచక్షణారహితంగా దుడ్డు కర్రలతో బాదుతూ ఒకచోట కుప్పేసారు. కొద్దిసేపటి క్రితం నిద్రలో ఒదిగి వుండిన ఆ వూరు హాహాకారాలతో, పెడబొబ్బలతో, చిన్నారుల భీతావహరోదనలతో మారుమోగిపోయింది.

ఆ తర్వాత 10 ఇండ్లను కాలబెట్టి, 19 మంది మగవాళ్లను తమతోపాటు బలవంతంగా గుంజుకుపోయారు. 10 ఇండ్లలో సర్వం బూడిదయింది. అప్పుడే పంటలు చేతికొచ్చిన కాలం కనుక, ధాన్యపు గదులన్నీ నిండి వుండినాయి. ఏడాది పాటు ఆకలి తీర్చాల్సిన ధాన్యం,

విత్తనాలై మళ్లీ మళ్లీ మొలకెత్తాల్సిన ధాన్యం అగ్నికి ఆహుతి అవుతుంటే చూడలేక రక్షించుకుందామని పోలీసుల, గూండాల వలయాలను ఛేదించుకోబోయిన వారికి మరిన్ని దెబ్బలు, మరింత నిర్బంధం తప్పలేదు. ఈ పది యిండ్ల వారూ కట్టుబట్టలతో మిగిలిపోయారు అని కూడా చెప్పుకోలేని పరిస్థితి. ఎందుకంటే అప్పుడే నిద్రలేచారు కనుక చాలా మంది వంటి మీద సరిగా గుడ్డలు కూడా లేవు. ఇక్కడి మహిళలు లంగా కట్టుకొని దాని మీద లుంగీ కట్టుకుంటారు. జాకెట్ వేసుకొని దాని మీద పైట వేసుకుంటారు. అయితే అప్పుడే నిద్రలేచిన తెల్లం సుబ్బి అనే మహిళ వంటి మీద లంగా తప్ప మరేం లేదు. ఆమెనలాగే కొట్టుకుంటూ గుంజుకొనిపోయి కుప్పేశారు. ఇంటి మీద పెంకుల కప్పు వేయాలని ఆమె గత కొంత కాలంగా అనుకుంటోంది. దాని కోసం అప్పుడో మేక, ఇప్పుడో మేక అమ్మి 12 వేలు కూడబెట్టుకుంది. ఆ ఇంటితో పాటు ఆ పైసలూ, పైసలతో పాటు ఆమె కలలూ కాలిపోయాయి. అంతేకాదు ఆమె భర్తనూ పోలీసులు ఎత్తుకుపోయారు.

పోలీసులు ఎత్తుకుపోయిన భర్తకోసం ఏడ్వాల్నా? నిలువ నీడ లేకుండా పోయినందుకు ఏడ్వాల్నా? వంటిని దాచుకోవడానికి గుడ్డముక్కయినా లేనందుకు ఏడ్వాల్నా? పైసా పైసా దాచుకున్న సొమ్ము బూడిదయినందుకు ఏడ్వాల్నా? తన చుట్టూ చేరి భీతిల్లిపోయి ఏడుస్తున్న పిల్లలు ఏ క్షణాన్నో ఏడుపాపి 'అమ్మా, ఆకలి' అంటే ఏం చెయ్యాలో అర్థంకాక ఏడ్వాల్నా? - ఈ స్థితి ఒక్క తెల్లం సుబ్బిదే కాదు నేడు డికెలో ఎందరెందరో అనుభవిస్తున్నది!

ఇక అదే రోజు ఈ వూరు ఖాళీ అయిపోయింది. కొన్ని కుటుంబాలు ఆంధ్రప్రదేశ్(ఎపి)లో వున్న తమ బంధువుల దగ్గరికి వెళ్తే, అధికశాతం కుటుంబాలు అడవిలోకి తలదాచుకోను వెళ్లాయి. ఇక్కడ కుటుంబాలు వెళ్లాయి అనడం కూడా సరైంది కాదు. ఎందుకంటే 19 మంది పురుషులు జుడూం చేతుల్లో వున్నారు. అంటే దాదాపు 19 కుటుంబాలు (ఈ వూర్లో మొత్తం 46 కుటుంబాలు) సగం భారాన్ని మోసే పురుషులు లేకుండానో, చేతికంది వచ్చిన కొడుకులు లేకుండానో ప్రాణభయంతో పరిగెత్తాయి. ఇండ్లు కాలనివారు మోయగలిగినంత ధాన్యం, తట్టా, బుట్టా హడావుడిగా సర్దుకొని వెళ్తే, ఇండ్లు కాలిన వాళ్లు వట్టి చేతులతోనే వూరు విడిచారు. అప్పటి నుంచీ తమ వూరికి ఒక గంట నడక దూరంలో కొండలపైన చెట్టుకొకరు, పుట్టకొకరు చెట్ల కిందనే బతుకు వెళ్లమార్చారు కొద్ది రోజులు. ఇక ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన వాళ్లు కొద్ది రోజులు బంధువుల ఇండ్లల్లో తల దాచుకున్నారు. వారితో పాటు జొన్న కోత పనులు చేసి సగం సగం కడుపులు నింపుకున్నారు. జొన్న కోతలు పూర్తయ్యాక ఆ మాత్రం కూడా బతుకు జరుగక తిరిగి తమ ప్రాంతానికి వచ్చారు.

మాడివి మాడ్కె అనే మహిళ 'మాకు ఆంధ్రలో బంధువు లెవరూ లేరు. కానీ ఈ వూరి వాళ్లతో కల్సి మేం కూడా వెళ్లాం. మరి అప్పుడు మాది ఎటువంటి పరిస్థితి? ఎటూ దిక్కు తోచలేదు. ఇక్కడే వుంటే చంపేస్తారని భయం. అందుకే కనీసం ప్రాణాలైనా రక్షించుకుందామని వెళ్లాం. పోలీసులూ, గూండాలు వెళ్లిపోయిన తర్వాత నేను ఇల్లును సల్లార్చుకున్నాను. కానీ అన్నీ కాలిపోయి ఏమీ మిగల్లేదు. పూర్తిగా బూడిద కాకుండా కొద్దిగా మిగిలిన ధాన్యాన్నే మూటకట్టుకొని వెళ్లాం. అక్కడ ఒకరి ఇంట్లో తలదాచుకున్నాం. బంధువులు కాకపోయినా మాకు వారు తలదాచుకోను నీడనిచ్చారు. రోజూ వాళ్లు వండుకొని గిన్నెల్ని ఖాళీ చేసి మాకిచ్చేవారు. తర్వాత మేం ఆ కాలిన బియ్యాన్నే జావ కాచుకుని తాగేవాళ్లం. కానీ మాకే పనీ దొరకలేదు. వారం రోజులకు మేం తీసుకుపోయిన ధాన్యం అయిపోయింది. ఇక ఆకలితో చావడమే మాముందున్నది. ఆ చావేదో ఇక్కడే చద్దామని తిరిగొచ్చేశాం' అని చెప్పింది.

ఇక పోలీసులు ఎత్తుకుపోయిన 19 మందిని బాగా కొట్టి వింజరం 'రాహత్ శిబిరం'లో బంధించారు. వీరిలో అయిదుగురిని ఎస్‌పిఒలు గానూ నియమించారు. రెండు వారాల తర్వాత వీరంతా - ఎస్‌పిఒలుగా నియమించబడిన వారితో సహా - పారిపోయి వచ్చి తమ కుటుంబాల్ని కలిసారు.

అయితే ఆ గ్రామస్తుల భయానక అనుభవాలు ఇంతటితో ముగిసిపోలేదు. 10 ఇండ్లను కాల్చినా, ప్రజలను చిత్రహింసలు పెట్టినా, 19 మందిని శిబిరంలో పెట్టి, కొట్టి బ్రెయిన్ వాష్ చేసినా ఈ వూరు లొంగిరాకపోవడంతో మే 6వ తేదీన ఈ వూరిపై మళ్లీ దాడి చేశారు. అప్పటికే వూరు ఖాళీ చేసారు కాబట్టి వూర్లో ఎవరూ దొరకలేదు. అయితే ఈసారి వూరిని పూర్తిగా కాల్చేశారు. ఊరి పొలిమేరల్లో దొరికిన రామాల్ అనే 15 ఏళ్ల అబ్బాయిని కాల్చి చంపారు. అడవిలో తలదాచుకుంటున్న నల్గురు మహిళలు నీళ్ల కోసం వెళ్తే పట్టుకొని ఎత్తుకుపోయారు. వీరిలో ముసకి ఇడమే అనే మహిళకు 6 గురు చిన్న చిన్న పిల్లలున్నారు. అప్పటికి నెల నిండని చంటిబిడ్డ కూడా వుంది. 'నాకు చిన్న పిల్లలున్నారు, నన్ను వదిలేయండి' అని ఆమె ఎంత ప్రాధేయపడినా జుడూం మూక వినిపించుకోలేదు. వీరిలో మాడివి అడిమే అనే 50 ఏళ్ల మహిళను పోలీసులు విపరీతంగా కొట్టారు. నెల రోజుల క్యాంపు దుర్భర జీవితం తర్వాత వీరిలో ముగ్గురు పారిపోయి వచ్చారు. కానీ గొర్రం కన్ని అనే 20 ఏళ్ల యువతి మాత్రం రాలేదు. వీరిని పట్టుకున్నప్పుడే 'ఈ పిల్ల బాగుందిరా' అని పోలీసులు

నేర్పిస్తామని ఆ అమ్మాయి నవ్వుతూ చెప్పింది. ఆ తర్వాత నేను మరో వూళ్లో పొలాల దగ్గరికి వెళ్లి చిన్న పిల్లలు కూడా తల్లిదండ్రుల వెనకాల గొడ్లను అదిలిస్తూ దున్నడం చూసాను. చిన్న పిల్లలకు దున్నడంలో మినహాయింపేమీ లేదు. కాకపోతే వారికోసం రాత్రి వండిన అన్నం కాస్త తీసుకెళ్తారు. వాళ్లు 10, 11 గంటలకు ఇంటికి తిరిగొచ్చేవారు. అప్పుడు ఆ ఇంటతను పశువుల్ని కట్టేసి, మొహం కడుక్కొని, స్నానం చేసి నడుం వాలిస్తే, పిల్లలు స్నానం చేసి ఆటల్లో పడేవారు. ఇక తల్లీ కూతుళ్లు మాత్రం ఇల్లూ, వాకిలీ శుభ్రం చేసి, గిన్నెలు తోమి, నీళ్లు తెచ్చి వంట చేసేవారు. అప్పుడు మొఖాలు కడుక్కొని, స్నానాలు చేసి అందరూ కల్సి అన్నం తినేవాళ్లు. ఆ తర్వాత తండ్రీ కొడుకులు పశువులను మేతకు తోలుకొని పోతే, తల్లీకూతుళ్లు వడ్లు దంచేవాళ్లు. ఆ తర్వాత విత్తనాలు బాగుచేసేవారు. ఇంతలో పొద్దు గూట్లో పడనే పడేది. ముఖ్యంగా మహిళలు క్షణం తీరిక లేకుండా పని చేసేవారు. ఈ లెక్కన జుడూం ఎందరి శ్రమను బుగ్గిపాలు చేసినట్టు! అది బుగ్గి చేసిన వేల క్వింటాల్ల ధాన్యంలో ఎన్నివేల పసిరెక్కల శ్రమ కూడా కల్సి వుందో!

ఒక్క ధాన్యంలోనేనా చిన్నారుల శ్రమ! చేతిలో చిన్న బుట్ట పట్టుకొని, చెట్టు చెట్టూ తిరుగుతూ, ఇప్పపూలు ఏరే పిల్లలు ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా కనబడుతారు. ఒక చేతిలో చిన్న గిన్నె పట్టుకొని, మరో చేతిలో చిన్న కత్తి పట్టుకొని అడవుల్లో తిరుగుతూ బంక సేకరించే పిల్లలను ఇక్కడ తరచూ చూస్తాం. బహుశా మరెంతో శ్రమలో పిల్లల భాగస్వామ్యం ఉండవచ్చేమో.

పిల్లల శ్రమేకాదు, వృద్ధుల శ్రమ కూడా ఎంత వుందో. నడుంలు వంగిపోయినా కర్ర సాయంతో నడుస్తూ ఇప్పపూలు ఏరే వృద్ధులూ, పశువులను కాసే వృద్ధులూ ఇక్కడ సర్వసాధారణంగా కనబడతారు.

మేం అలా కాలిన ఇండ్ల మధ్య ఏదో పోగొట్టుకున్న వారిలా తిరుగుతూ వుండగా ఆశ్చర్యకరంగా ఒక ఇల్లు మాత్రం కాలకుండా కనబడింది. దాన్ని పొరపాటున కాల్చకుండా వదిలేసారంతే ఆ ఇంటి వాళ్లు దాడి జరగక ముందే తాళం వేసి ఎక్కడికో వెళ్లారట. అంతే వేసిన తాళం వేసినట్టే ఉంది. ఇల్లయితే కాలలేదు కానీ, ఆ ఇంట్లోకి వచ్చే ధైర్యం ఆ ఇంటి వారికి లేదు. కనీసం ఆ యింట్లోని సామాగ్రిని పట్టుకుపోయే ధైర్యమూ లేదు. మొన్నటి దాకా ఈ వూర్లో ఇండ్లన్నీ ఇలా వుండేవి అని చెప్పుకోవడానికి ఒక నమూనాగా ఆ ఇల్లు మిగిలి వుందంతే. మరొక ఇల్లు సగమే కాలింది. మరో సగం, ఆ సగంలో వున్న సామాన్లు

ప్రజలు పరుగులు పెట్టారు. అందులోని 34 కుటుంబాలు 'బండడు'కు వచ్చాయి. మిగితా కుటుంబాలు మరోచోటికి వెళ్లిపోయాయి. అలా ప్రాణభయంతో పారిపోయి వచ్చిన కొత్త చెరువు గ్రామస్తులను 'బండడు' ప్రజలు అక్కున చేర్చుకున్నారు. వారికి తమ ఇండ్లల్లో చోటు ఇచ్చారు. కొన్ని కొత్త పాకలను కూడా వేసి ఇచ్చారు. తమ భూముల్లో కూడా వాటా ఇచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా కల్గిందేదో కలోగంజో కల్సే తాగుదామనే భరోసానిచ్చారు. మేం వెళ్లేనాటికి కొత్త చెరువు వాళ్లు బండడులో సెటిలయి 5 నెలలు కావస్తోంది. అయితే సరిగ్గా వారం రోజులకు మా పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో మేం మళ్లీ బండడు వెళ్లాం. అప్పటికి పరిస్థితంతా మారిపోయింది. ఊర్లో ఏ సందడీ లేదు. వేడుకా లేదు. ఊరంతా నిర్మానుష్యం. కొత్త చెరువు వారికి తమ ఇండ్లల్లో చోటునిచ్చిన వారు ఇప్పుడు తమ ఇండ్లను ఖాళీ చేసారు. కొత్త చెరువు వారికి తమ భూముల్లో వాటానిచ్చిన వారు ఇప్పుడు తామే భూముల్లోకి వెళ్లడం లేదు. తమ వూరికి దగ్గర్లో వున్న రేగడి గ్రామాన్ని హెలికాప్టర్లో వచ్చి తగులబెట్టారని తెల్సి ముందు జాగ్రత్తగా వీళ్లు తమ గ్రామాన్ని వదిలేసారు. ఇప్పుడిక ఈ వూరి వాళ్ళూ ఈ ఊర్లో ఆశ్రయం పొందిన కొత్త చెరువు వాళ్లు తలదాచుకోను మరోచోటికి తరలి వెళ్లారు. ఆ మరోచోటు కూడా ఎన్నాళ్లు ఆశ్రయమిస్తుందో ఎవరికీ అర్థం కాని పరిస్థితి.

ఇటువంటి పరిస్థితి నేడు డికెలో సల్వాజుడూం జరుగుతోన్న ప్రాంత ప్రజలందరిదీ. మానవజాతి ఒకనాడు ఆహార అన్వేషణలో భాగంగా సంచార జీవనం చేసింది. కానీ ఇక్కడి ఆదివాసీ ప్రజానీకం తమ కడుపులు నిండే భూముల్నీ, తమ స్థిర నివాసాన్ని వదిలేసుకొని మళ్లీ సంచార జీవితం చేయాల్సిన పరిస్థితి. అభివృద్ధి క్రమంలో మానవజాతి పొందిన స్థిర నివాసాలను 'అభివృద్ధి' పేరుతో పాలకవర్గాలు అస్థిరం చేయడం ఇక్కడ గమనార్హం.

ఈ సంచార జీవితాన్ని ఎందుకు రుద్దుతున్నాయి? ఈ ప్రశ్నను ముకుంతోము గ్రామస్తుడైన లచ్చిందొరను అడిగితే, "మా భూముల్లో బంగారముంది, ఇనుముంది, ఇంకెంతో సంపదుంది. దీన్ని దోచుకోవాలంటే, ఇక్కడ పార్టీ ఆటంకంగా వుంది. పార్టీని లేకుండా చేయాలంటే, మొదట ఇక్కడ ప్రజలు లేకుండా చేయాలనుకుంటోంది ప్రభుత్వం. అందుకే మమ్మల్ని ఇక్కడ లేకుండా చేయడం కోసం మాయిండ్లు కాలబెడ్తోంది. మా ఆస్తుల్ని సర్వనాశనం చేస్తోంది. మమ్మల్ని ఇష్టం వచ్చినట్లుగా చంపుతోంది'' అన్నాడు.

వికసిస్తున్న అభివృద్ధిని కాలరాస్తోన్న విధ్వంసం

ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం ఎన్నెన్నో పథకాలు చేపడుతున్నామని ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటాయి. కానీ వాస్తవానికి ప్రజల అభివృద్ధికి దోహదపడకపోగా, అవి ఆ అభివృద్ధిని ఎంతగా కాలరాస్తాయో ఇక్కడి సల్వాజుడూం బీభత్సానికి గురైన ప్రతి గ్రామంలో చూడొచ్చు.

మనం ఉదాహరణకు ముకుంతోము అనే గ్రామం గురించి చెప్పుకుందాం. నేను సల్వాజుడూం బీభత్సానికి ఇంకా గురికాని కొన్ని గ్రామాలను చూశాను. చక్కగా తీర్చిదిద్దినట్టుండే ఇండ్లూ, వాకిళ్లూ, వాటిల్లో మెదిలే మనుషులూ, జంతువులూ, పక్షులూ. మేం ఏ వూరికి వెళ్లినా పలకరింపులూ, కరచాలనాలూ, కనీ కనిపించని చిరునవ్వులు మాకెదురుపడేవి. ఆ పలకరింపుల్లో ఎక్కడా ఆర్భాటాలుండవు, అనవసరపు హావభావాలుండవు, 'కడుపులో లేకున్నా కావలించుకోవడం' ఉండదు. ఏ కృత్రిమత్వమూ అంటని సహజత్వం. సజీవత్వం తొణికిసలాడుతుంది ఈ గ్రామాల్లో. అటువంటిది ముకుంతోము గ్రామాన్ని చూస్తే మనసు బాధగా మూల్గింది. అదొక గ్రామంలా లేదు, అందులో మనుషుల్లేరు, పలకరింపులు లేవు, కరచాలనాలు లేవు, వీధుల్లో ఎదురుపడే అమాయకమైన పిల్లల చూపులూ లేవు.

ఎటు చూసినా కాలి కుప్పకూలిన ఇండ్లు, కాలిపోయి నల్లగా మిగిలిన సగం సగం మొండి గోడలు, తనువంతా కాలి బొబ్బలెక్కి, అచేతనంగా పడివున్న నేలతల్లి దేహంలా అంతా నిర్జీవత్వం. అదొక శ్మశానంలా ఉందని కూడా చెప్పలేం. ఎందుకంటే చచ్చిపోయిన మనుషులను ఖననం చేయడానికో, దహనం చేయడానికో శ్మశానానికి మనుషులు వెళ్తారు, గుమిగూడుతారు, స్వేచ్ఛగా ఏడుస్తారు, ఒకరినొకరు ఓదార్చుకుంటారు. కానీ ఇప్పుడు ఇదొక నిషిద్ధ ప్రాంతం. ఈ వూళ్లో పుట్టిన, మొన్నటిదాకా ఈ వూరే ప్రపంచంగా బతికిన ప్రజలెవ్వరూ ఈ వూళ్లోకి అడుగుపెట్టడానికి కూడా సాహసించడం లేదు. దెబ్బల నుండీ, మంటల నుండీ, వెంటాడే విల్లు బాణాల నుండీ, తుపాకీ తూటాల నుండీ, ప్రాణ భయంతో హాహాకారాలతో, పెడబొబ్బలతో, నెత్తుటి గాయాలతో, పరుగెత్తి, పారిపోయి తప్పించుకున్న ప్రజలు, పీడకల నుంచి ఉలిక్కిపడి లేచిన భీతి నుండి అప్పటికింకా తేరుకోలేదు. మేం ఒక ఇంట్లోకి, క్షమించండి కప్పు కాలి, కుప్ప కూలి వున్న మొండి గోడల్లోకి కాలి, కూలిన ద్వారం గుండా వెళ్లబోయాం. లోపల నుంచి కొన్ని పందులు ఒక్క ఉదుటున పరిగెత్తుకుంటూ వచ్చి మా పక్క నుండే

కనుచూపుమేరలో కనిపించనంత దూరం పారిపోయాయి - ఇక్కడి గ్రామాల్లో చాలా కుటుంబాలు పందులను పెంచుకుంటాయి. ఇండ్ల పక్కనే పందుల గూళ్లు ఉంటాయి. సర్వసాధారణంగా అవి వీధుల్లో స్వేచ్ఛగా విహరిస్తుంటాయి. మనుషుల ఉనికిని పెద్దగా లక్ష్య పెట్టవు. అటువంటిది మా ఉనికి పసిగట్టగానే అవి అంతగా బెదిరిపోయాయంటే ఇంకా అవి కూడా భీతావహస్థితిని నుంచి బయట పడలేదనిపించింది.

జుడూం మూక ఇండ్లనే కాదు గొడ్ల, మేకల, పందుల, కోళ్ల, పాకలనూ గూళ్లనూ సహితం కాల్చేసింది. దొరికిన పశు పక్ష్యాదులను కొట్టి, చంపి ఆ మంటల్లో కాల్చుకు తిన్నారు, తమతో పట్టుకెళ్లారు. ఇక బెదిరి పారిపోయిన పశు పక్ష్యాదులేవీ ప్రజలకు దక్కలేదు. నిన్నటిదాకా మనుషుల పెంపకంలో, దాదాపు మనుషులతో కలిసి మెలిసి బతికిన పెంపుడు జంతువులు నేడు మనుషుల ఉనికికే బెదిరిపోయి పరుగెడుతున్నాయి. మా ప్రయాణాల్లో పలుచోట్ల మా ఉనికిని పసిగట్టి ప్రాణభీతితో పరుగెడుతున్న పశువుల మందలు మాకు తారసపడ్డాయి.

మేం శిథిలాల్ల మారిన ప్రతి ఇంట్లోకీ వెళ్లి చూసాం. కాలి కుప్పకూలిన పై కప్పులు, పగిలిన పెంకులూ, కాలి కరిగిన బిందెల, గిన్నెల అవశేషాలూ, బూడిద కుప్పలైన ధాన్యమూ, బట్టలు.... ఏ ఇంట్లో చూసినా ఇవే దృశ్యాలు. కాలిన ఈ ఇండ్ల వెనుక, ఈ ఆస్తుల వెనుక, బూడిదైన ఈ ధాన్యపు కుప్పల వెనుక ఎంత శ్రమ వుండి వుంటుందో నేను ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే నేను ప్రత్యక్షంగానే చూసాను. ఈ పర్యటనకు గాను కా. కన్ని తదితరులను కలువడం కోసం ఎదురుచూస్తూ ఒక వూరిలో మరో కామ్రేడ్‌తో కల్సి నేను రెండు రోజులు వున్నాను. ఆ రెండు రోజులూ మేం ఒక యింట్లో ఉన్నాం. ఆ ఇంటి జంటకు ఒక అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలు. అమ్మాయి పెద్దది, 20 ఏళ్లు ఉండొచ్చు. ఏరియాస్థాయి కె.ఎ.ఎం.ఎస్ (క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్- డి.కెలోని విప్లవ మహిళా సంఘం) నాయకురాలు, జనతనా సర్కార్‌లోనూ సభ్యురాలు. చురుకైన కార్యకర్త. అబ్బాయిలు మాత్రం చిన్నవాళ్లు. పెద్దబ్బాయికి 12 ఏళ్లు ఉండొచ్చు. చిన్నవాడికి మరీ 6,7 ఏళ్లే. మసక మసక చీకటి ఉండగానే వీళ్లంతా నిద్రలేచి గబగబా దుక్కులకు వెళ్లిపోయేవారు. ఆడవాళ్లు కూడా దున్నుతారని నాకు ముందే తెలుసు కనుక చిన్న పిల్లాడిని తీసుకెళుతుంటే ఇంట్లో చూసేవాళ్లు ఎవరూ లేక తీస్కెళ్తున్నారేమో అనుకున్నా. ఇపుడు మేం ఉన్నాం కనుక మాతో ఉంచేసి పొమ్మని నేను వాళ్లతో అంటే ఆ చిన్నబ్బాయి కూడా దున్నుతాడని వాళ్లు చెప్పారు. అంత చిన్న పిల్లవాడు కూడా దున్నుతాడా అని నేనాశ్చర్యపోతే, సరిగా నడవడం వస్తే చాలు దున్నడం

ఆత్మహత్య చేస్కోవాల్సిన పరిస్థితి లేదు. ఉన్న ఉద్యోగాలు వూడిపోయి పొట్టపోసుకోవడానికి పనుల కోసం కాళ్లరిగేలా తిరిగే అవసరం లేదు. ఏ పనీ దొరక్క ఒళ్లమ్ముకునే, రక్తమమ్ముకునే, కిడ్నీలమ్ముకునే, కన్న పిల్లలనమ్ముకునే దుస్థితి వీళ్లకు లేదు. అడుక్కునే దుస్థితీ లేదు. పార్టీ ప్రవేశం నుండీ నేటి వరకూ వీళ్ల జీవన స్థితిగతిలో ఒక క్రమబద్ధమైన ఎదుగుదల కనబడుతుంది. కష్టం చేసుకుంటే కలో గంజో తాగొచ్చనే నిశ్చింత వీరిలో కనబడుతుంది. భూమీ, ఇల్లూ, వాకిలీ, కూడూ, గుడ్డ వంటి ప్రాథమిక అవసరాలు తీరడం వల్ల సౌకర్యవంతమైన జీవనం కొరకు కొన్ని వసతులను సమకూర్చుకోవడం మొదలైంది. ఇన్నాళ్లూ ఊహకు కూడా అందని 'చదువు' అనే ఆలోచన వికసించడమూ మొదలైంది.

ఇదంతా ఈ ప్రజలు, బూర్జువా ప్రభుత్వ సహకారం ఏం లేకుండానే సాధించుకున్నారు. నిజం చెప్పాలంటే ఆ ప్రభుత్వంతో పోరాడుతూనే, ఇంకా స్పష్టంగా చెప్పాలంటే పోరాడ్డం ద్వారానే సాధించుకున్నారు. ఈ పోరాటమే లేకుంటే పాతికేళ్ల క్రితం వలె తమ అడవిలో తామే పరాయి వాళ్లలా ఆకు తెంపుకోవాలన్నా, కాయ ముట్టుకోవాలన్నా, చెట్టు కొట్టుకోవాలన్నా, గొడ్లను, మేకలను, ఆఖరికి కోళ్లను మేపుకోవాలన్నా అడుగడుగునా భయపడుతూ, ఫారెస్టు వాళ్ల దౌష్ట్యాన్ని చవి చూస్తూ, ఒకచోటి నుండి మరో చోటికి వలసపోతూ ఉండాల్సిన పరిస్థితే వుండేదేమో. అసలు ఈ పరిస్థితయినా ఉండేదా? ఈ పోరాటమే లేకుంటే, ఈ పాటికి ఈ అడవులు మల్టీ నేషనల్ కంపెనీల చేతుల్లో పడి ఎడారులయ్యేవి కాదా!

అలా కాకుండా, తమ గడ్డను తాము కాపాడుకుంటూ, సాధించుకున్న అభివృద్ధిని పాలకవర్గాలు ఎంత మాత్రమూ సహించడం లేదు. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన ఈ వూరికి దాదాపు 150 మంది పోలీసులూ, నాగాలూ, గూండాలు రెండు బ్యాచులుగా వచ్చారు. మొదట వచ్చిన బ్యాచ్ వాళ్లు తమ వద్ద ఉన్న పేర్ల జాబితా చదువుతూ 'ఊరాల్ ఇల్లెక్కడా' 'పొజ్జె ఇల్లెక్కడ' అనడిగారు. ఇంకా మరికొందరి ఇండ్ల గురించీ అడిగారు. వీరంతా సంఘ నాయకులు. చురుకైన కార్యకర్తలు. ఈ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి క్రమాన్ని కొనసాగించడంలో ప్రస్తుతం కీలకపాత్ర వహిస్తున్న వాళ్లు, అందుకే జుడూం మూకకు మొదటి టార్గెట్లు అయ్యారు. వీరి ప్రశ్నలకు ఆ గ్రామస్తులెవరూ నోరు మెదపలేదు. కానీ వారితోనే వచ్చిన గూండాలు చూపించడంతో సంఘ నాయకులకు చెందిన ఆరు ఇండ్లను తగులబెట్టారు. ఊరాల్ భార్య ఏదనీ, పొజ్జె ఏదని పదే పదే అడిగారు. ఈ మూకను చూసి కెఎంఎస్ కార్యకర్త అయిన పొజ్జె తప్పుకుంది. ఊరాల్ భార్య ప్రజల్లో కలిసే వుంది కానీ, ఎవరూ

అన్నీ బాగానే వున్నాయి. అయితే ఆ తర్వాత వాటిని ముట్టుకున్న వాళ్లు లేరు. కొన్ని ఇండ్లలో ఏ మూలకో కాలకుండా కొద్దిగా ధాన్యం మిగిలుంది. కానీ వాటిని తీస్కెళ్లే ధైర్యం ఎవరూ చేయడం లేదు. ఊరికి చివర్లో ఉన్న ఇండ్ల వాళ్లు మాత్రం రహస్యంగా వచ్చి కాలకుండా మిగిలిందేమన్నా వుంటే పట్టుకెళ్తున్నారు. ఊరి మధ్యకు మాత్రం ఎవరూ వచ్చే సాహసం చేయడం లేదు. మేం ఊళ్లో తిరుగుతుండగా ఒకతను వూళ్లోకి రాబోయి, మమ్మల్ని దూరం నుంచి చూసి, జుడూం వారే అనుకొని వెనక్కి తిరిగి పరిగెత్తాడు. మేం గట్టిగా పిలిచేటప్పటికి తిరిగి వచ్చాడు. అట్లా తమ వూరికీ, తమ ఇండ్లకూ ప్రజలు దొంగల్లాగా వచ్చి వెళ్తున్న స్థితి.

మేం అలా కాలిన మొండి గోడల మధ్య, కూలిన శిధిలాల మధ్య, బూడిద కుప్పల మధ్య చాలాసేపు తిరిగాం. ఆ మొండి గోడలు మాకు ఆ వూరి ప్రజలు మొన్నటిదాకా ఎలా బతికారో అర్థం చేయించాయి. ఇండ్లన్నీ కాస్త విశాలంగానే మూడు నాలుగు గదులతో ఉండేవని ఆ శిధిలాలను చూస్తే అర్థమయింది. దాదాపుగా అన్నీ బెంగుళూరు పెంకులవే. మూడు ఇండ్లలో సిమెంట్ గచ్చు కూడా వుండింది. అన్ని ఇండ్లకూ అనుబంధంగా పశువుల పాకలూ, కోళ్ల గూళ్లూ ఉండేవని అర్థమయింది. 56 ఇండ్లు వుండిన ఈ వూరికి మూడు వైపులా మూడు బోరింగులు ఉన్నాయి. ఒకచోట బోరింగు పక్కనే స్నానాల గదీ, బట్టలు ఉతుక్కోవడానికి సిమెంటుతో కట్టిన అరుగు కూడా ఉన్నాయి. గతంలో ఇక్కడి ప్రజానీకం కాలువల్లో, చెరువుల్లో స్నానం చేయడమే వుండేది. పశువులు తాగే, ఈతకొట్టే నీళ్లలోనే మనుషులూ స్నానం చేయడం వల్ల, చర్మ వ్యాధులూ తదితరాల బారినపడ్డం సాధారణమైన విషయంగానే వుండేది. అంతేకాదు బహిరంగ ప్రదేశాల్లో స్నానాలు చేయవల్సి రావడం వల్ల వంటిమీద కొన్ని బట్టలుంచుకునే చేస్తారు. ఇలా చేయడం వల్ల ముఖ్యంగా మహిళలకు దాపురించే జబ్బులకు కొదువేం ఉండదు. ఇటువంటి ఇబ్బందుల నుండి ఇక్కడి ఉద్యమం (ముఖ్యంగా ఇది మహిళా ఉద్యమ కృషి అనుకుంటా) విముక్తిని కలిగిస్తోంది. ఈ మధ్య కాలం నుంచీ ఊళ్లల్లో బోరింగుల పక్కనో, బావుల పక్కనో ప్రజల ఆర్థిక పరిస్థితిని బట్టి తాటాకులతోనో, గోడలతోనో స్నానపు గదులను కట్టుకుంటున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో ఈ స్నానపు గదులు మహిళల కోసం మాత్రమే ఉంటున్నాయి. ఒక గ్రామంలో మాత్రం పురుషులకూ విడిగా ఓ స్నానపు గది ఉండడం నన్ను ఆశ్చర్యపరిచింది. పురుషుల స్నానానికి ఏ మరుగూ అవసరం లేదని పితృస్వామ్య సమాజం భావిస్తుంది. స్త్రీలు మరుగున సాన్నం చేయడం తప్పనిసరి అయిన మైదాన ప్రాంతాల్లో సహితం పురుషులు బహిరంగంగా చేయడం సాధారణంగా వుంటుంది. కానీ పురుషుల స్నానానికి కూడా మరుగు అవసరం అనే

సంస్కారయుత భావన ఆదివాసీ సమాజంలోనూ మొదలయిందంటే ఇది కేవలం ఉద్యమ కృషి ఫలితమే.

నాకు ఈ వూళ్లోని బోరింగులనూ, స్నానాల గదులనూ చూస్తే నేను గతంలో పని చేసిన పట్టణంలోని ఒక మురికివాడ గుర్తొచ్చింది. ఆ మురికి వాడ పేరు ఇందిరా నగర్. బాగా రద్దీగా ఉండే రోడ్డును ఆనుకొని వుంటుందా 'నగర్'. ఇప్పుడా స్థల వైశాల్యం గుర్తులేదు కానీ చాలా తక్కువ స్థలంలో దాదాపు 40 కుటుంబాలు, గత 40 ఏళ్లుగా నివాసముంటున్నాయి అక్కడ. చిన్న చిన్న పాకలు వేసుకొని ఉంటున్నారందరూ. పాకలన్నీ కిక్కిరిసినట్టుగ ఉంటాయి. ఏ పాక 35-40 అడుగుల వైశాల్యాన్ని మించదు. అన్ని పాకలకు వెళ్లడానికి వీలుగా రెండడుగుల వెడల్పుతో రెండు బాటలు ఉంటాయి. ఆ పాకల్లో వండుకోవడం, తినడం తప్ప మరేమీ చేయలేరు. రోడ్డు మీద ఒక బోరింగు వుంటుంది. వీళ్లంతా గిన్నెలు తోముకోవడం, బట్టలుతుక్కోవడం, స్నానం చేయడం అన్నీ ఈ బోరింగ్ దగ్గరే, అంటే రోడ్డు మీదే. చివరకు అన్నం తిన్న చేయి కడుక్కోవాలన్నా రోడ్డు మీదకు పోవల్సిందే. ఆ 'నగర్'కు ఎదురుగా ఒక సులభ్ కాంప్లెక్స్ ఉంటుంది. (అదీ ఈ మధ్యే కట్టారు) అందులో పైసలిచ్చి మలవిసర్జనకు వెళ్తారు. మూత్ర విసర్జన మాత్రం ఆ రోడ్డు పక్కనే, ఈ 'నగర్'కు ఆనుకొని ప్రవహించే మురుక్కాలువలో చేయవల్సిందే. మహిళలు భుజాల దాకా లంగా కట్టుకొని బోరింగ్ దగ్గరే గబగబా స్నానాలు కానిచ్చేస్తారు. ఆ బోరింగ్‌కు ఎదురుగా ఒక లాడ్జి వుంటుంది. ఆ లాడ్జి పై అంతస్తులో పిట్ట గోడ కానుకొని చూసే మగవాళ్లనూ, రోడ్డు మీద వెళ్తూ తిరిగి తిరిగి చూసే మగవాళ్లను తిట్టుకుంటూ, వాళ్ల కామెంట్లను భరిస్తూ, భరించలేనపుడు గొడవపడ్తూ స్నానం చేయడం ఇక్కడి ఆడవాళ్లకు అలవాటయిపోయింది. ఎంతో అభివృద్ధి చెందాయని ప్రభుత్వాలు చెప్పుకునే హైటెక్ నగరాల నడిబొడ్డున, అదీ ప్రధానుల పేరు పెట్టుకున్న వీధుల్లోనే, మహిళలు స్నానం చేయడానికి ఇంతగా ఇబ్బంది పడుతూంటే, మారుమూల ఆదివాసీ గ్రామాల్లో ప్రజలు చేసుకుంటున్న ఇటువంటి ఏర్పాట్లు, ఇక్కడి సామాజిక అభివృద్ధి దిశను సూచిస్తున్నాయి.

ఇక మేం అక్కడ తిరిగీ తిరిగీ ముకుంతోము ప్రజలు ప్రస్తుతం తల దాచుకుంటున్న రహస్య ప్రదేశానికి (ఆ చోటు మాకు రహస్యం కాదు) వెళ్లాం. మేం ఓ అరగంట నడిచాక 'బేనోర్' (ఎవరు) అనే మాట గట్టిగా వినిపించింది. మా టీం సభ్యులు సమాధానం చెప్పిన వెంటనే, విల్లు పట్టుకున్న ఓ యువతి చెట్టు చాటు నుండి బయటకు వచ్చి మాకు చేతులు

కలిపింది. అక్కడి నుండి మేం మరికొంచెం ముందుకు వెళ్తే, పొలాలు దున్నుతూ మనుషులు కనబడ్డారు. మేం వాళ్లను పలుకరించి మకాంకు అనుకూలంగా ఉండే జాగా చూసుకొని కిట్లు దించుకున్నాం. వర్షానికి మేం కప్పుకున్న పాలిథిన్ షీట్లను ఆరబెట్టుకునే ప్రయత్నంలో మేముండగానే మెల్లగా చెట్ల చాటునుండీ, పొదల చాటునుండీ మనుషులు మావైపు రాసాగారు. కాస్త దూరం నుండి చూస్తే అక్కడసలు మనుషుల ఉనికి ఉన్నట్టుగానే అర్థం కాలేదు. దగ్గరికి వెళ్లి చూస్తే మనుషులే కాదు, వాళ్లు వేసుకున్న పాకలూ కనబడ్డాయి. చెట్లచాటున, పొదల చాటున, గుట్ట అంచుల్లో ఒక్కోచోట రెండు, మూడు చిన్న చిన్న పాకలు వేసుకున్నారు.

వాళ్లందర్నీ ఒకచోట జమచేస్తే, వాళ్లు ఎన్నెన్నో విషయాలు చెప్పుకొచ్చారు. ఆ మాటల్లో వాళ్ల గతం, వర్తమానం కొంతమేరకు మాకర్థమైంది. భవిష్యత్తు గురించిన వారి ఆందోళనా అర్థమయింది. వాళ్ల మీద దాడి జరిగిన తీరును వాళ్లు చెపుతుంటే మా కళ్లముందు ఆనాటి బీభత్సం రూపుకట్టింది.

దాడికి ముందు ఈ వూర్లో 56 ఇండ్లు వుండినయ్. ఉద్యమం ఈ వూరికి పరిచయమయ్యేనాటికి చాలా తక్కువ ఇండ్లు వుండినయ్. ఉద్యమ సంబంధాలు బలపడ్డాక ఫారెస్టు వాళ్ల బెడద తగ్గడం వల్ల గ్రామం మరింతగా స్థిరపడింది. ఉద్యమ నేతృత్వంలో భూములు సాగుచేసుకున్నారు. ప్రతి కుటుంబమూ 3 నుండి 10 ఎకరాల భూమిని అంటే సగటున 5 ఎకరాల భూమిని పొందింది. ఆర్థిక స్థితి మెరుగుపడే కొద్దీ పాకలు తీసేసి చిన్న చిన్న ఇండ్లు కట్టుకున్నారు. ఆ తర్వాత ఆ చిన్న చిన్న ఇండ్లు తీసేసి కొంచెం పెద్ద యిండ్లు కట్టుకున్నారు. ఇప్పుడు కాల్చేసిన ఇండ్లన్నీ ఐదారేండ్ల క్రితంవి. పాత ఇల్లంటే పదేండ్ల క్రితంది. అందరికీ గొడ్లు, మేకలు, కోళ్లు ఉండేవి. దాదాపు 20 కుటుంబాల వారికి పందులుండేవి. వూర్లో 10 సైకిల్లూ, 5 రేడియోలూ, 4 టేప్ రికార్డర్లూ వుండేవి. ఐదారు మందికి చేతి గడియారాలుండేవి. ఈ ఊరికి చెందిన మొత్తం పదమూడు మంది బాలలు - నల్గురు కోంటలో, నల్గురు వింజరంలో, అయిదుగురు గోర్కాలో చదువుకుంటుండేవారు.

ఈ కొద్ది వివరాలు మనకేం తెలియజేస్తున్నాయి? నేడు మొత్తం సమాజం సాధించిన 'అభివృద్ధి'తో పోలిస్తే వీళ్లు సాధించింది పెద్ద అభివృద్ధి కాకపోవచ్చు. బయట సమాజంలో ఉనికిలో వున్న వస్తు సామాగ్రి, పరిజ్ఞానం, వసతులు, సౌకర్యాలు ఏవీ వీళ్లకు అందుబాటులో లేకపోవచ్చు. కానీ నేడు బయట సమాజంలో మెజారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న రేపెలా బతకాలి అనే సమస్య వీళ్లకు లేదు. ఆకలితో అలమటించాల్సిన పరిస్థితి లేదు. అప్పులతో

పెడుతున్న సమాజం ఎదురుపడింది. తాము పుట్టి పెరిగిన వూర్లల్లో, తమ సొంత యిండ్లల్లో రక్షణ లేక వూర్లనూ, ఇండ్లనూ ఎప్పుడో వదిలేశారు. ఇప్పుడు అడవుల్లో ఎక్కడో రహస్య ప్రదేశాల్లో ఉంటున్నప్పటికీ అనుక్షణం అభద్రత పొంచే వుంది.

వెల్లుం గ్రామస్తులైన రుక్మిణి, మక్డి, పొజ్జెలు కోంటలో చదువుకుంటున్న తమ పిల్లల్ని చూడ్డానికి వెళ్తూ వుంటే బండ గ్రామం వద్ద జుడూం మూక ఎదురుపడి విపరీతంగా కొట్టారు. దీనితో ఈ మహిళలు ఎంతగా భయభ్రాంతులయ్యారంటే, అప్పటి నుండీ వీరు ఎటు అడుగుపెట్టాలన్నా సంశయించే పరిస్థితి. అలాగని ఎటూ వెళ్లకుండా తమ వూర్లల్లోనే తమ ఇండ్లల్లోనే ఉండే పరిస్థితీ లేదు. నిజానికి ఈ సంఘటన ఈ ప్రాంతంలో జుడూం ప్రారంభమైన కాలంలో జరిగింది. ఇప్పుడైతే కోంట వంటి ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఎంతమాత్రమూ లేదు. వెళ్తే తిరిగొచ్చే పరిస్థితీ లేదు.

ఒక్క కోంట వంటి ప్రాంతాలకు మాత్రమే వెళ్లలేని పరిస్థితా?

ఎప్పుడో ఊరిని విడిచి, అడవిలో వుంటున్న నీలంమడుగు గ్రామస్తులైన మాడివి అడిమే (50), ముసకి ఇడిమే (35), ముసకి దేవే (60), గొర్రం కన్ని (20)లు నీళ్ల కోసం చెలిమ దగ్గరకు వెళ్తే జుడూం మూక వారిని అక్కడి నుండే ఎత్తుకెళ్ళి శిబిరంలో పెట్టింది. ఇప్పగూడెం గ్రామానికి చెందిన సోడి ముత్తాల్ వూరిని ఎప్పుడో వదిలేసినప్పటికీ నీళ్ల తావు దగ్గర 'జుడూం'కు చిక్కాడు, అతన్ని క్రూరంగా చంపేశారు. ఎండం గ్రామం ఇంకా జుడూం దాడికి గురికాలేదు. ప్రస్తుతానికి సురక్షితంగానే వుంది. కానీ ఈ గ్రామానికి చెందిన ఒక టీచర్ జీతం తెచ్చుకోవడానికి కోంటకు వెళ్లి ఇక తిరిగి రాలేదు. ఈ సంగతిని మేం ఆ గ్రామానికి వెళ్లినపుడు అతని కుటుంబ సభ్యులు ఆందోళన పడుతూ తెలియజేశారు.

ఇలా ఎన్నని చెప్పగలం? ఇంటా, బయటా, అడవిలో, ఎక్కడా రక్షణ లేని స్థితిలో ప్రజలు అనుక్షణం ప్రమాదాన్ని శంకిస్తూ బతకాల్సిన పరిస్థితి. ఏమాత్రం ఏమరుపాటుగా వున్నా జుడూం బారిన పడుతున్న పరిస్థితి. అందుకే మమ్మల్ని చూసి కూడా జుడూం వారేనని భయపడి పారిపోబోయిన వాళ్లు ఎంతో మంది మా ప్రయాణంలో మాకెదురుపడ్డారు. ఈ పరిస్థితి ఇక్కడి ప్రజానీకానికి ఎన్నో విధాలుగా సామాజిక సంకెళ్లను విధిస్తోంది.

పాలకవర్గాల విస్మరణకు గురై వెనుకబడిన ఈ ప్రాంతాలను అభివృద్ధి పరిచే ప్రక్రియను ఇక్కడి ఉద్యమం చేపట్టింది. అందులో భాగంగా ఇక్కడి ఉత్పత్తి విధానాన్ని అభివృద్ధి పరుస్తోంది.

చూపించకపోవడం వల్ల ఆమె ఆ మూకబారి నుండి తప్పించుకోగలిగింది. పొజ్జె తల్లిని మాత్రం విపరీతంగా కొట్టారు. మరో పది మందిని పట్టుకొని నీలంమడుగు ఊరిదాకా తీస్కెళ్లారు. వీరిని బాగా కొట్టారు. ఈ దెబ్బలకు కుంజం లచ్చిం దొరకు చెవిలో నుండి రక్తస్రావమయింది. వీరి సమక్షంలోనే 'నీలమడుగు'ను కాల్చివేసారు. ఆ తర్వాత వీరిని 'జుడూం'లో చేరాలని హెచ్చరించి వదిలేసారు. వీరిలో నుండి ఊరాల్ తమ్ముడు భీమాల్‌ను మాత్రం పట్టుకుపోయి కోంట శిబిరంలో పెట్టారు. తర్వాత కొద్దిసేపటికే మరో బ్యాచ్ వచ్చి 20 మందిని, ఊరి బయట దాకా తీసుకుపోయి అక్కడ బాగా కొట్టారు. నాగా పోలీసులు తుపాకులను తిరగేసి విచక్షణా రహితంగా కొట్టారు. చెట్లను విరిచి వాటితో కొట్టారు. అగ్గి పుల్లలు గీసి కాల్చి హింసించారు. అలా కాసేపు అందరికీ 'నరకం' చూపించాక, వూరంతా జుడూంలో కలువాలనీ, కలుస్తే ఈ హింస ఉండదని చెప్పి వదిలేసారు.

అయినా ఈ వూరి వాళ్లెవరూ జుడూంలో చేరకపోవడంతో మరోసారి ఈ వూరు మీద పడి ఇండ్లన్నీ కాల్చేశారు. అప్పటికే వూరును ఖాళీ చేయడం వల్ల ప్రజలెవరూ వూళ్లో దొరకలేదు. కానీ అప్పుడే ఏదో పని మీద అటువైపుగా వెళ్లిన అడమాల్ అనే వ్యక్తిని కాల్చి చంపారు. అడమాల్ శరీరంపై మూడు తూటాలు తగిలిన గుర్తులు ఉన్నాయనీ, దాన్నిబట్టి చూస్తే పట్టుకొని దగ్గర నుండి కాల్చి చంపినట్టు అన్పించిందని గ్రామస్తులు చెప్పారు.

ఇలా దాడికి గురయిన ప్రజలు రెండు నెలలపాటు చెట్ల కిందే గడిపారు. కుండల్లో వండుకుంటూ డొప్పల్లో తింటూ కొద్ది రోజులు గడిపారు. ప్రస్తుతం ఒక్కోచోట రెండు మూడేసి పాకల చొప్పున దగ్గర దగ్గర్లో మొత్తం అయిదుచోట్ల పాకలు వేసుకొని అందరూ వాటిలోనే సర్దుకొని ఉంటున్నారు. ఈ పాకలకు దగ్గర్లో రెండుచోట్ల అతి చిన్న నీటి చెలిమెలు ఉన్నాయి. వీటిలో నీళ్లు సరిగా ఊరక మురికి నీళ్లే తోడుకోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం ఈ మురికి నీళ్లే వీరందరికి ప్రాణాధారం. అడవిలో అక్కడా ఇక్కడా భద్రపరుచుకున్న ధాన్యం తడిసిపోతూ వుంది. ఊరికి అటువైపున ఉన్న భూములను వదిలేసి, ఇటువైపున వున్న భూములను మాత్రమే ప్రస్తుతం సాగుచేసుకుంటున్నారు. పశువులు బెదిరి పారిపోవడం వల్ల చాలా మందికి, ఉన్న కాస్త భూమినైనా దున్నుకోను పశువుల్లేవు. బడులల్లో చదువుతున్న వాళ్లను కూడా జుడూం మూక చంపడమో, ఎత్తుకుపోయి శిబిరాల్లో పెట్టడమో చేస్తున్నారు. కనుక ఈ వూరి పిల్లలందర్నీ తల్లిదండ్రులు బడుల నుంచి తీసుకొచ్చారు. ఇక వారి చదువులు ఆగిపోయినట్టే.

తమ కడుపులు నిండే భూములను కోల్పోయి రేపెలా బతకాలనే పరిస్థితికీ, పశువుల మందలను కోల్పోయి, వున్న కాస్త భూమిని కూడా దున్నుకోలేని పరిస్థితికీ, సురక్షితమైన ఇండ్లను కోల్పోయి, చెట్ల కింద బతకాల్సిన పరిస్థితికీ, మూడు బోరింగులకు దూరమై మురికి నీళ్లతోనే గొంతు తడుపుకోవాల్సిన పరిస్థితికీ, ఇప్పుడిప్పుడే మొదలైన చదువులను ఆపేసుకోవాల్సిన పరిస్థితికీ ప్రభుత్వం వీళ్లను నెట్టేసింది.

ఇలా ఒకవైపు అభివృద్ధిని కాలరాస్తూ, మరోవైపు ఏ ఉద్యమ నేతృత్వంలో ప్రజలు ఈ అభివృద్ధిని సాధించుకున్నారో, ఆ ఉద్యమాన్ని మాత్రం అభివృద్ధి నిరోధక ఉద్యమం అనంటోంది.

ఎన్నెన్ని సామాజిక సంకెళ్లు!

సల్వాజుడూం ఇక్కడి సమాజ అభివృద్ధిని ఎలా కాలరాస్తున్నదో ఇందాక ముకుంతోము గ్రామం ఉదాహరణతో చెప్పాను. బహుశా ఇది పునరుక్తి అనిపిస్తుందేమో గానీ ఇదే విషయాన్ని మరికొంత వివరంగా, విస్తృతంగా చెప్పాలనుకుంటున్నా. ముఖ్యంగా సల్వాజుడూం ఇక్కడి ప్రజానీకానికి ఎన్ని రకాల సామాజిక సంకెళ్లను విధిస్తున్నదో మరింత అర్థం చేసుకోవడానికి ఇది అవసరమని భావిస్తున్నా.

మా పర్యటన కంటే నాలుగైదు నెలలకు ముందు సల్వాజుడూం జరుగుతున్న ప్రాంతానికి కొంచెం దూరంలో వున్న ఒక గ్రామం వద్ద మేం మకాం వేశాం. ఒకరోజు ఉదయాన్నే మా మకాం పక్క నుంచి ఒక పదేళ్ల బాలిక ఒక చేత్తో చిన్న గిన్నె, మరో చేత్తో ఓ చిన్న కత్తి పట్టుకొని వెళ్తూ కనబడింది. ఆ పాపను మేం కాసేపు ఆపాం. 'ఎక్కడికి వెళ్తున్నావు' అనే మాటను కోయలో ఏమంటారో అప్పటికే తెల్సు కనుక అడిగాను నేను. అడవికి వెళ్తున్నానని చెప్పిందా పాప. 'ఎందుకూ' అనడిగితే 'బంక కోసం' అంది. అంత చిన్న పాప వంటరిగా వెళ్లడం చూసి, 'భయం వెయ్యదా?' అనే మాటను కోయలో ఏమంటారో పక్కనున్న కామ్రేడ్‌ను కనుక్కొని ఆ పాపతో అన్నాను. బదులుగా ఆ పాప నా వైపు భావరహితంగా ఓ చూపు విసిరి వెళ్లిపోయింది. ఆ పాప చూపుల్లో ఏ భావమూ వ్యక్తం చేయలేదు గానీ, 'భయం ఎందుకూ' అనే ఒక భావం ఆమె మనసులో మెదిలుంటుందని, ఆ తర్వాత ఎందరో బాలలు అలా వంటరిగా వెళ్లడం చూసిన నాకు ఎన్నోసార్లు అనిపించింది.

బయటి ప్రపంచంలో స్కూలుకు వెళ్లిన పిల్లలు క్షేమంగా తిరిగొస్తే తల్లిదండ్రులు 'హమ్మయ్య' అనుకోవాల్సిన పరిస్థితి. ఇక ఆడ పిల్లలనైతే ఎటన్నా పని మీద వెళ్తూ పక్కింట్లో అప్ప జెప్పి వెళ్లాలన్నా భయపడాల్సిన పరిస్థితే. పక్కింటి దాకా ఎందుకు? సొంత ఇండ్లల్లోనే రక్షణ లేని పరిస్థితి. అటువంటిది ఈ బాలలు ఇలా ఒంటరిగా వెళ్లడం చూస్తే 'ఇదెంత సురక్షిత సమాజం!' అనిపించక మానదు. 'పోనీ మనుషుల భయం లేకపోవచ్చు. కానీ క్రూర మృగాల భయమన్నా ఉండదా' అని ఒక కామ్రేడ్‌తో అంటే 'ఈ అడవిలో పెద్దగా క్రూర మృగాలు లేవని' చెప్పాడు. ఒకవేళ ఉన్నా వాటికీ అంతగా భయపడరేమో.

నాకు ఇంత సురక్షిత సమాజంగా తోచిన ప్రాంతం నుంచి దాదాపు ఓ పది, పదిహేను కి.మీ దూరం పోతే ఎక్కడా రక్షణ లేని, రక్షణ కోసం పలు దిక్కులకూ ప్రజలు పరుగులు

అమ్మాయిని చూస్తే ఎంత నిస్సహాయంగా అన్పించిందో. ఆమెకు వైద్యం చెయ్యగలిగినంత పరిజ్ఞానం మాకెవ్వరికీ లేదు. ఆ వూరు కోంటకు పెద్ద దూరంలో లేదు. ప్రాణాలు పోతున్నా ఆస్పత్రికి తీసికెళ్లలేనంత పేదరికమూ లేదు. వాళ్ల వూరు అప్పటికి సల్వాజుడూం దాడికి కూడా గురికాలేదు. కానీ వాళ్లు కోంటకు వెళ్లాలంటే సల్వాజుడూం చక్రబంధంలోంచే వెళ్లాలి. ఆ సాహసం ఎలా చేయగలరు? మా దగ్గరున్న ఆంటిబయాటిక్స్, బి కాంప్లెక్స్, ఐరన్ మాత్రలు ఇచ్చాం. కానీ ఆ మాత్రలు ఆ అమ్మాయిని బతికించాయో లేదో! ఈ పాటికి ఆ అమ్మాయి చనిపోయిందేమో అనే ఆలోచన వద్దని ఎంత అనుకున్నా నాకెన్నిసార్లు వస్తుందో.

మరోచోట మా మకాం దగ్గరికి ఒక 7,8 ఏళ్ల అబ్బాయిని తీసుకొచ్చారు. అతడికి చెవిలో పుండయింది. వాళ్లేదో పసరులాంటిది పోసినట్టున్నారు. మా దగ్గరున్న మెడికల్ బాక్స్‌లో హైడ్రోజన్ పెరాక్సైడ్ కోసం వెతికితే, డబ్బాలో ఆఖరి బొట్లున్నాయి. అది వేసి ఆ పుండును క్లీన్ చేసాను ముందు. అది క్లీన్ చేస్తుంటే వచ్చిన దుర్గంధానికి నాకు కడుపులో తిప్పినట్లయింది. ఆ తర్వాత చెవిలో వేయడానికి మా దగ్గర ఏ మందులూ లేవు. కొన్ని ఆంటీబయాటిక్ మాత్రలిచ్చి ఆ పిల్లవాడి తల్లికి వాటిని ఎలా తినిపించాలో వివరించాం. ఆ పుండు తగ్గిపోయుంటుంది. ఎందుకంటే ఆ తర్వాత నాకు కల్సిన ఆ ప్రాంత మెడికల్ టీం వాళ్లకు ఈ 'కేస్' గురించి చెప్పాను. ఆ తర్వాత వాళ్లయినా ఆ పుండును తగ్గించి వుంటారు. కానీ అప్పటికే ఆ చెవి వినిపించకుండా పాడయిపోయి వుంటుందేమో అని బలంగా అనిపిస్తోంది నాకు. సకాలంలో వైద్యం అందితే ఇది చాలా చిన్న సమస్య. కానీ ప్రస్తుత స్థితిలో ఇది వినికిడి శాశ్వతంగా కోల్పోయేంత పెద్ద సమస్య.

ఇక మరో వూళ్లో ఒక 2,3 ఏళ్ల అబ్బాయిని వాళ్లమ్మ ఎత్తుకొని మా దగ్గరికి తీసుకువచ్చింది. ఆ అబ్బాయికి వంటినిండా గజ్జి. మనిషి పసిమి ఛాయ వాళ్లమ్మలాగే. పెద్ద పెద్ద కళ్లతో చూడముచ్చటగా వున్నాడు. ఆరోగ్యంగా వుంటే అమూల్ బేబీలు వాడి ముందు బలాదూరే! కానీ ప్రస్తుతం ఎముకల మీద గజ్జితో నిండిన పల్చని తోలు తప్ప మరేమీలేదు. పెద్ద పెద్ద కళ్లనిండా నిర్జీవమైన చూపులు. ఆ తర్వాత వాళ్లమ్మవైపు కాస్త పరిశీలనగా చూస్తే ఆమె వంటి మీద కూడా గజ్జి కనబడింది. నీక్కూడా వుంది కదా అని అంటే, ఇంటిల్లిపాదికీ వుందని చెప్పింది. అయితే చిన్న వయసు కనుక ఆ అబ్బాయిని పూర్తిగా తినేసింది. మాదగ్గర కొద్దిగానే వున్న ఆంటిబయాటిక్ మాత్రలు మొత్తం ఆమె చేతుల్లో పెట్టాం. ఇంటిల్లిపాదీ తినాలని చెప్పాం. అంతేగాక పసుపు రుద్దుకొని వేడినీళ్లతో స్నానం చేయాలని చెప్పాం.

ఇక్కడి వ్యవసాయం పూర్తిగా వర్షాధారం. అది కూడా గత కొద్ది కాలం వరకూ చాలా ప్రాథమిక దశలో వుండింది. అయితే ఇక్కడి ఉద్యమం వ్యవసాయ విధానంలో కొన్ని మార్పులు తేవడం ద్వారా, నీటి వసతిని కల్పించడం ద్వారా, సహకార పద్ధతిని అమలు చేయడం ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తోంది. ప్రజలందరికీ భూ వసతినీ కల్పిస్తోంది. అంతేగాక వ్యవసాయానికి అవసరమైన పశువుల్ని తినడాన్ని నిరుత్సాహ పరుస్తోంది. వేట ప్రియులైన ఇక్కడి ప్రజానీకం ఎక్కువ సమయాన్ని వేటలోనే గడపడాన్ని నిరుత్సాహపరుస్తూ వారిని వ్యవసాయం వైపు మరలిస్తోంది. రకరకాల పంటలు వేయడాన్ని నేర్పుతోంది. ఫలితంగా ఇక్కడ వ్యవసాయం కొంత అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధి ప్రజల ఆర్థిక స్థితిలో కొంత మెరుగుదలను తీసుకురావడం స్పష్టంగానే కనబడుతుంది.

అయితే ఇప్పుడు జుడూం దెబ్బ వలన చాలా భూములు బీడుపడ్డాయి. తమ ఊరిని వదిలేసి మరో వూరికి వెళ్తున్న జుడూం బాధితులకు ఆ వూరి ప్రజలు కొంత భూమిని ఇస్తున్నారు. అయితే పశువుల్ని కోల్పోయిన బాధితులు ఆ మాత్రం భూముల్ని దున్నుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. మరో విషాదకరమైన విషయమేమంటే ఇన్నాళ్లు తాము తినకుండా పెంచి పోషించుకున్న పశువుల మందలు తమకు దొరక్కుండా పారిపోతుంటే వాటిని దారికి తెచ్చుకోలేని నిస్సహాయ స్థితిలో తమ పశువుల్ని తామే వేటాడుకొని తింటున్నారు.

అటవీ ఉత్పత్తుల సేకరణ కూడా ఇక్కడి సామాజిక ఉత్పత్తిలో ముఖ్యమైనది. ఇక్కడ ఉద్యమం బలపడక ముందు అటవీ ఉత్పత్తులను అతి చౌకగా కొనేసి ఆదివాసీ శ్రమను, వ్యాపారులూ, దళారీ పెట్టుబడిదారులు విపరీతంగా దోచుకున్నారు. అయితే ఉద్యమం ఈ దోపిడీకి అడ్డుకట్టలు వేసింది. ఇది కూడా ఇక్కడి ప్రజానీకపు ఆర్థిక స్థితిని గణనీయంగా మెరుగుపరిచింది.

అయితే జుడూం దెబ్బతో తమ అడవుల్లో తామే స్వేచ్ఛగా సంచరించలేని పరిస్థితి వల్ల తర తరాలుగా అటవీ ఉత్పత్తుల మీద ఆధారపడుతున్న ఈ ప్రజానీకం దానికి దూరమవుతున్నారు.

జుడూం విధిస్తోన్న సామాజిక సంకెళ్లు విద్యను కూడా ఎలా అడ్డుకుంటున్నాయో ముకుంతోము ఉదాహరణలో తెలుసుకున్నాం. ఇక్కడ మరి కొంచెం చెప్పుకోవాలంటే ఆదివాసీలకు చదువు అవసరమని ప్రభుత్వం ఏనాడూ గుర్తించలేదు. అయితే ఉద్యమం

మాత్రం ఆ అవసరాన్ని గుర్తించి ఇక్కడ ప్రతీ జనతనా సర్కార్ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాలను నడుపుతోంది. ఒక్క దక్షిణ బస్తర్ డివిజన్ పరిధిలోనే ఇటువంటి పాఠశాలలు దాదాపు 80 వున్నాయి. అంతేకాదు రెండో, మూడో రెసిడెన్షియల్ పాఠశాలలను కూడా నడుపుతోంది. ఈ పాఠశాలల్లో చదివిన వారు ఆ తర్వాత తమకు సమీపంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారు. అయితే జుడూం మొదలయ్యాక, వూర్లే లేకుండా పోయాక ఇక బడులెలా మిగులుతాయి? వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న పిల్లలను కూడా జుడూం మూకలు ఎత్తుకుపోవడం, చంపేయడం చేస్తున్నారు కనుక, తల్లిదండ్రులు తమ పిల్లల్ని బడుల నుంచి తెచ్చేసుకున్నారు. అలా తెచ్చుకున్న పిల్లలే తల్లిదండ్రులకు దక్కినట్టు. తీసుకురాని పిల్లలు బతికున్నారో లేదో కూడా తెలియని పరిస్థితి. ఇలా ఇప్పుడిప్పుడే మొదలవుతున్న చదువులు ఆగిపోయాయి.

ఇక్కడ వైద్యం గురించి ఇంకొంచెం వివరంగా చెప్పాలనిపిస్తోంది. దేశంలో ఎక్కడయినా ఆదివాసీలకు మందులంటే ఆకులూ, బెరళ్లూ, వేర్లతో చేసే పసర్లూ, గుళికలే. దేశంలో ఎక్కడయినా ఆదివాసీలు ఇంగ్లీషు మందులు ఉపయోగిస్తున్నారంటే అవి ఖచ్చితంగా నక్సలైట్ ఉద్యమం ఇచ్చినవేనని ఢంకా బజాయించి చెప్పవచ్చు. ప్రతి దళమూ మందుల కిట్టు పెట్టుకుంటుంది. ఏ గ్రామానికి ఏ పని మీద వెళ్లినా వైద్యం చేయడమనే కార్యక్రమం తప్పనిసరిగా వుంటుంది. ఏదైనా పని మీద దళ సభ్యులు ఒక్కరు వెళ్లినా రోగులు, డాక్టర్ వచ్చినట్టే భావించి వారి బాధలు చెప్పుకుంటారు. తల్లిదండ్రులు రోగపీడితులైన తమ పిల్లల్ని తీసుకొని కొండంత ఆశతో వస్తారు. అలాంటి సమయాల్లో అత్యవసర అవసరం కోసం తమ జేబుల్లో పెట్టుకున్న మందులను కూడా వాళ్లకి ఇచ్చివేసి వచ్చిన అనుభవాలు ప్రతి నక్సలైట్‌కీ ఉంటాయి. ఎక్కడో మకాం వేసిన దళం ఆచూకీ కనుక్కుని వైద్యం కోసం పరిగెత్తుకుంటూ రావడం అన్ని రాష్ట్రాల్లోని దళ ప్రాంతాల్లో సాధారణ విషయమే. ఇక చచ్చిపోవడం ఖాయమని అన్ని ఆశలూ వదిలేసుకున్న ఎంతో మందిని చివరి ఘడియల్లో వెళ్ళి అక్షరాలా ప్రాణం పోసి బతికించిన అనుభవాలు ఉద్యమ వైద్య చరిత్రలో లెక్కలేనన్ని వుంటాయి. అందుకే దళాలు ఇచ్చే మందులపట్ల ప్రజలకు గాఢమైన విశ్వాసం వుంటుంది. మలేరియా డిపార్ట్‌మెంట్ వాళ్లు ఇచ్చే మాత్రలను పారేసి, అవే క్లోరోక్విన్ మాత్రలను దళాల దగ్గర తీసుకుపోయే ప్రజల గురించి కామ్రేడ్స్ నవ్వుకుంటూ చెప్పుకుంటారు. ఉద్యమం సాపేక్షికంగా అభివృద్ధి చెందిన డికెలో పార్టీ వైద్యం కోసమే కొన్ని ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తోంది. ఈ టీంలు గ్రామ గ్రామానికి వెళ్లి వైద్యం చేస్తాయి. అవసరమైన మేరకు వైద్య

శిబిరాలు నిర్వహిస్తాయి. ప్రజలకు వైద్యాన్ని అందించడంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వాలు, ప్రజలకు ఇలా అందుతున్న వైద్యాన్ని కూడా నిర్బంధాన్ని ప్రయోగించడం ద్వారా అడ్డుకుంటున్నాయి.

సల్వాజుడూం మొదలయ్యాక వ్యాధులు కూడా పెరిగాయి. ఎందుకంటే మునుపటిలాగా సురక్షితమైన బోరింగు నీళ్లు తాగే, వాటితో స్నానం చేసే అవకాశం ఇప్పుడు ప్రజలకు లేదు. తలదాచుకోను ఇండ్లు కూడా లేక ఎండకు ఎండుతూ, వానకు నానుతూ వున్న పరిస్థితి, ఇక ఒక చిన్న పాకలో రెండు, మూడు కుటుంబాలు కుప్పగా ఉండే పరిస్థితి. వీటికి తోడు తిండి గింజలను కోల్పోవడం వల్ల తిండి కొరత కూడా ఏర్పడిన పరిస్థితి. ఇవన్నీ రోగాలు పెరగడానికి దోహదం చేసేవే. మేం వెళ్లిన ప్రతిచోట జ్వరమూ, దగ్గూ, జలుబూ, గజ్జి తదితర జబ్బులతో బాధ పడుతున్న రోగులను చూశాం.

ఈ రోగాల బాధ ఎంతగా ఉందో చెప్పడం కోసం నేనొక సంఘటన చెప్తాను. ఆదివాసీలు ఆటపాటలంటే ప్రాణం పెడతారు. మేం ముకుంతోము గ్రామస్తులను కల్సినపుడు, అక్కడికి మహిళా సి.ఎన్.ఎం (చేతన నాట్య మంచ్ - దండకారణ్యా సాంస్కృతిక సంఘం) దళం కూడా వచ్చింది. మేం ప్రజలతో మాట్లాడ్డం పూర్తయిన తర్వాత ఈ దళం సాంస్కృతిక ప్రదర్శన ఇవ్వడం ప్రారంభించింది. చాలా రోజులుగా ఆటపాటలకు దూరమయ్యారేమో ప్రజలంతా ఆసక్తిగా చూడసాగారు దాన్ని. కానీ ఇంతలో కొంచెం దూరంలో ఒక కామ్రేడ్ మందుల డబ్బా తెరిచి ఎవరికో మందులివ్వడాన్ని కొందరు గమనించారు. అంతే వారు లేచి ఆ 'డాక్టర్' కామ్రేడ్ దగ్గరికి వెళ్లారు వైద్యం కోసం. అలా క్రమ క్రమంగా కొద్ది సేపట్లోనే సాంస్కృతిక ప్రదర్శన ముందు మా టీం తప్ప మరెవరూ లేకుండా అందరూ వైద్యం కోసం వెళ్లిపోయారు. దాంతో సి.ఎన్.ఎం కామ్రేడ్స్ కొంచెం చిన్నబుచ్చుకుని తమ ప్రదర్శనను ఆపేశారు. చాలాసార్లు ఒకవైపు మీటింగో, సాంస్కృతిక ప్రదర్శనో నడుస్తుంటే మరోవైపు వైద్యం నడవడం చూసాను నేను. కానీ ఇలా సాంస్కృతిక ప్రదర్శన ముందు ఎవరూ లేకుండా ఖాళీ అవడం మాత్రం మొదటిసారి చూసాను.

మేం చింతగుప్ప అనే గ్రామం దగ్గరికి వెళ్లినపుడు ఒక 20 ఏళ్ల అమ్మాయిని చూశాం. 15 రోజుల క్రితం ఆమె ఒక బిడ్డను ప్రసవించింది. ఆ బిడ్డ పురిట్లోనే చనిపోయింది. మనిషి ఒక్క రక్తపు చుక్క లేనట్టుగా తెల్లగా పాలిపోయి వుంది. ఆమెను చూడగానే అర్థమయింది, బిడ్డ ఎందుకు చనిపోయిందో. ప్రస్తుతం ఆమెకు విపరీతంగా తెల్లబట్ట అవుతోంది. ఆ

అభివృద్ధిని ఎన్నడూ సహించలేని బూర్జువా సర్కార్, ప్రజల పక్షాన నిలబడ్డందుకు ఈ జనతనా సర్కార్లను నిర్మూలించ పూనుకుంది.

ఈ గ్రామాలనూ, ఈ సర్కార్లను ధ్వంసం చేస్తూ సల్వాజుడూం ఒక పెద్ద పురోగమనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూంది. అలా అడ్డుకుంటూ ప్రజల ముందు అది ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని ఉంచుతోంది?

తమల్ని తాము పరిపాలించుకునే సత్తా వున్న ఈ ప్రజల్ని తీసుకెళ్లి శిబిరాల్లో పెట్టి పరాధీనులుగా మార్చుతోంది. సుందర భవిష్యత్‌కు దారులు వేసే సామర్థ్యమున్న యువతను ఎస్.పి.ఒలు(ప్రత్యేక పోలీసు అధికారులు) మార్చి, తమ భవిష్యత్‌నే గాక, మొత్తం సమాజ భవిష్యత్‌నే నాశనం చేసే విధ్వంసకులుగా తయారు చేస్తోంది. ఇక రేపు ఈ ప్రజలకు సొంతమైన ఈ అడవుల్ని, ఈ సంపదనూ సామ్రాజ్యవాదుల చేతుల్లో పెట్టి అవి స్థాపించే ఫ్యాక్టరీల్లో, గనుల్లో ఈ ప్రజలను కూలీలుగా మార్చాలనుకుంటోంది.

కానీ ఈ కుట్రలను భగ్నం చేయడం కోసం బీజప్రాయంలోనే ఉన్న ఈ జనతనా సర్కార్లు క్రూరమైన బూర్జువా సర్కార్‌తో భీకరపోరుకు తలపడుతున్నాయి.

అట్లా అనాలోచితంగా చెప్పాం గానీ అట్లా స్నానం చేయడం వాళ్లకు అసాధ్యమైన విషయం. ఇంతకు ముందులా తీరుబడిగా స్నానం చేసే అవకాశం వాళ్లకిపుడు లేదు. ఎప్పుడో రహస్యంగా వెళ్లి, మురికివో గిరికివో కాసిన్ని నీళ్లు తెచ్చుకొని వాటితోనే సర్దుకునే పరిస్థితాయె. నిజానికి గజ్జి అనేది ఎంత చిన్న సమస్య! కానీ ప్రస్తుతం ఇది ప్రాణాంతక సమస్యగానే పరిణమించింది. ఆ బాబును తలచుకున్నప్పుడల్లా మనసెంత ఉసూరుమంటుందో. నిర్జీవమైన చూపులకు కూడా ఇంత శక్తి వుంటుందా అన్పిస్తుంది. ఎందుకంటే ఆ చూపులు నన్ను వెంటాడుతూ ఉన్నాయి.

ఆ తర్వాత మాకు ఈ ప్రాంతంలో తిరిగే మెడికల్ టీం కల్సింది. ఈ టీం బాధ్యుడు కా. ప్రదీప్‌తో నేను మాకెదురుపడిన రోగుల గురించి ఏకరువు పెట్టాను. అందులో చాలా మంది అతని దృష్టిలో వున్నవారే. అప్పటికే వాళ్ల టీం వైద్యం కూడా చేసి వున్నది. 'మందులకు చాలా కొరత వుంటోంది. మునుపటిలాగా మందులు తెప్పించే పరిస్థితి లేదాయే. అంతేగాక మునుపు నాలుగైదు గ్రామాలకు అందుబాటులో ఒకచోట శిబిరం వేసి కొద్ది రోజులు అక్కడే వుండి వైద్యం చేసే వాళ్లం. కానీ ఇప్పుడు ఒక్కరోజు శిబిరం నడిపే పరిస్థితి కూడా లేదు. ఒక్కరోజు శిబిరం వేసినా జుడూం దాడికి గురికావాల్సి వస్తోంది. అందుకే మందులిచ్చి వచ్చేస్తున్నాం. ఆ మందులకు ఆ జబ్బులు తగ్గుతున్నాయా లేదా అని పరిశీలించే అవకాశమేలేదు. ఇక మళ్లీ వెళ్లినప్పుడు తెలియాల్సిందే'' అన్నాడు బాధగా నిట్టూర్చుతూ.

ఇది రాసేనాటికి ఈ కామ్రేడ్ (ప్రదీప్) జుడూం దాడిలో అమరుడయ్యాడనే బాధకరమైన వార్త తెలిసింది నాకు. ఇంతటి తీవ్ర నిర్బంధంలో సహితం ప్రజలకు శక్తి వంచన లేకుండా వైద్యం చేస్తున్న ఇటువంటి ప్రజావైద్యులను చంపి ప్రభుత్వాలు ప్రజలకు ఈమాత్రం వైద్యం కూడా అందకుండా చేస్తున్నాయి.

ఇలా చెప్పుకుంటూపోతే సల్వాజుడూం ఎన్నెన్ని కోణాల్లో ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తుందో కదా అన్పిస్తోంది.

మా భవితను మేమే నిర్మించుకుంటాం

మా పర్యటన ముగిసాక నేను మరో ఎపిటి కోసం నిరీక్షిస్తూ ఒక వూర్లో వున్నాను. నేనున్నప్పుడే ఆ వూళ్లో జనతనా సర్కార్ (ఇక్కడ ఏర్పడుతున్న విప్లవ రాజ్యాధికార కమిటీని జనతనా సర్కార్ అని వ్యవహరిస్తున్నారు. జనతనా అంటే కోయ భాషలో ప్రజల అని అర్థం) ఎన్నిక జరిగింది. ఆ సమావేశానికి నేనూ వెళ్లాను. ఎన్నిక ముందు, అంత వరకూ ఉనికిలో వున్న జనతనా సర్కార్ తన రెండేళ్ల పాలనను సమీక్షించుకుంది. ఆ సమావేశంలో నేనూ కూర్చున్నా. ఏరియా పార్టీ కమిటీ నుంచి కా. జ్యోతి ఈ సమావేశాన్ని నిర్వహించింది. (కా. జ్యోతి ఈ గడ్డ మీదే పుట్టి పెరిగింది. ఉద్యమ ప్రారంభం నాటికి ఆమె మామూలు గృహిణి. భర్తతోపాటు ఉద్యమంలోకి వచ్చింది. తర్వాత భర్త బలహీనపడి ఉద్యమం నుండి వెళ్లిపోయినా ఆమె దృఢంగా నిలబడింది.) ఆమె సర్కార్ లోపాలనూ, సర్కార్ కమిటీలోని వ్యక్తుల లోపాలనూ సమావేశంలో చక్కగా గుర్తింపచేస్తుంటే, సర్కార్ కమిటీ సభ్యులంతా నిర్ద్వంద్వంగా ఆమోదించారు.

ఆ తర్వాత కమిటీ మొత్తం ప్రజల ముందు స్వయం విమర్శ చేసుకుంది. రక్షణ కమిటీ నుంచి సెంట్రీ నిర్వహణలో లోపం జరుగుతోందనీ, ముఖ్యంగా వర్షాకాలంలో సెంట్రీ కోసం ప్రత్యేకంగా పాక లేకపోవడం వల్ల సెంట్రీ సక్రమంగా ఉండడం లేదని దాని బాధ్యుడు మాట్లాడాడు. అభివృద్ధి కమిటీ బాధ్యుడు బడి నిర్వహణ సరిగా జరగడం లేదని మాట్లాడాడు. జంగల్ బాచావో కమిటీ బాధ్యురాలు తాను వేసిన ఫైన్ల లెక్కలు చెప్పింది. న్యాయ కమిటీ బాధ్యుడు తాము నిర్వహించిన పంచాయితీల గురించి చెప్పాడు. ఆ తర్వాత ప్రజల నుండి విమర్శలను కోరితే ఒక్క విమర్శ కూడా రాలేదు. ఒక్క విమర్శ కూడా రాలేదంటే ఆ సర్కార్ అంత లోపరహితంగా ఉందని అనుకోలేం. ఉన్న లోపాలను గుర్తించే చైతన్యం ప్రజలకు ఇంకా రాకపోవచ్చు. కానీ గతంలో తాము చూసిన బూర్జువా సర్కార్‌తో పోలిస్తే ఈ సర్కార్, వాళ్లకు ఎన్నోరెట్లు సంతృప్తిని ఇచ్చుంటుందని నాకనిపించింది. ముఖ్యంగా జంగల్ బచావో కమిటీ బాధ్యురాలు 'నేనెవరికైనా అన్యాయంగా ఫైన్లు వేస్తే చెప్పండి' అనంటే అందరూ ముక్త కంఠంతో 'లేదు లేదు' అన్నారు. అలాగే న్యాయకమిటీ బాధ్యుడు 'పంచాయితీలు చేసినపుడు నేనేమన్నా కల్లు, సారా తాగి వుంటే చెప్పండి' అనంటే మళ్లీ అందరూ అదే ముక్తకంఠంతో 'లేదు, లేదు' అన్నారు. గతంలో ఆకు ముట్టుకున్నా దెబ్బలు తిన్న, ఫైన్లు కట్టిన, అవమానాలు పొందిన, కఠిన శిక్షలు అనుభవించిన వారికి ఈ సర్కార్ పనితీరు ఎంత గొప్పగా వుంటుంది? అలాగే పంచాయితీల పేరిట ఇరుపక్షాల నుంచీ కల్లూ, సారా, కోళ్లూ, మేకలను తిన్న పెద్ద మనుషులను చూసిన ఈ ప్రజలకు, ఈ న్యాయ కమిటీ ఎంత న్యాయమైనదిగా తోస్తుంది? అందుకే ఈ సర్కార్‌లో లోపాలను ఎత్తి చూపలేకపోయారు. అంతేకాదు ఇదే సర్కార్ కమిటీని ఏ మార్పులూ లేకుండా మరో రెండేళ్లకు ఎన్నుకున్నారు. 'వీళ్లనే మళ్లీ ఎన్నుకోవాల్సిన అవసరం లేదు. మరెవ్వరినైనా ఎన్నుకోవచ్చు' అని కా. జ్యోతి సూచిస్తే 'వేరే వాళ్లెందుకు వీళ్లు బాగా పని చేశారుగా' అని కితాబులిచ్చారు కూడా.

అంతేకాదు సర్కార్ కమిటీ స్వయం విమర్శ చేసుకున్న వైఫల్యాలను సవరించుకోవడానికి జనసభ (ఓటర్లూ, సర్కార్ కమిటీని కలిపి జన సభగా వ్యవహరిస్తున్నారు) వెంటనే కొన్ని నిర్ణయాలను కూడా చేసింది. సెంట్రీ లోపాలను సరిదిద్దడంలో భాగంగా, వర్షాకాలం సెంట్రీ కోసం ప్రత్యేకంగా ఒక పాకను వేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం జనతనా సర్కార్ అన్ని వూర్లల్లో బడులు నడిపే పరిస్థితి లేదు (ఉపాధ్యాయులు లేకనే.) సాధారణంగా మూడు నాలుగు సమీప గ్రామాలకు కల్సి ఒక బడి వుంటుంది. అయితే వర్షాకాలంలో వాగులూ, వంకలు దాటుకొని మరొక వూర్లోకి బడికి వెళ్లడం పిల్లలకు కష్టమై, కొందరు వెళ్లడం మానేస్తున్నారు. ఈ విషయాన్ని సమావేశంలో తీవ్రంగా చర్చించి, వర్షాకాలం పెద్దలే పిల్లల్ని తీసుకెళ్లి వాగులు దాటించి రావాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లోని ఒక నిర్ణయం వెంటనే అమల్లోకి వచ్చింది. సమావేశం జరిగిన తెల్లారే నేనున్న వూళ్లో హడావుడి మొదలైంది. ప్రజలంతా సమరోత్సాహంతో ఉరుకులు, పరుగుల మీద జట్లు, జట్లుగా పోయి సెంట్రీ పాక కోసం పొడవాటి దుంగలు కొట్టుకురావడం, తాటాకులు మోసుకురావడం నాకైతే కన్నుల పండుగగానే అన్పించింది. ప్రజల పాత్ర వుంటే పాలన ఎంత సక్రమంగా వుంటుందో ప్రత్యక్షంగా చూసినట్టనిపించింది.

తమ జీవితాలను మెరుగుపరుచుకోవడానికి స్వయంగా తామే ఏర్పర్చుకుంటున్న ఈ సర్కార్లు బీజప్రాయంలోనే ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమమే పరమావధిగా ఉన్నాయి. ఇప్పటికి గ్రామ, ఏరియా స్థాయిల్లో ఏర్పడ్డ ఈ సర్కార్లు ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో మెరుగుదల తీసుకురావడానికి విశేషంగా కృషి చేస్తున్నాయి. బూర్జువా సర్కార్ విధానాల వల్ల గత కొంత కాలం వరకూ తీవ్రంగా వెనుకబడి వున్న ఈ ప్రాంతంలో, ఇటీవల సాధిస్తోన్న అభివృద్ధి అంతా జనతనా సర్కార్ల ఆధ్వర్యంలోనే జరిగింది. ఇవి మరింతగా బలపడితే, మరింతగా విస్తృతమైతే సమాజం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది. కానీ

వీరిద్దరితో మేం మాట్లాడాం. వీరు చేసిన తప్పులన్నింటినీ ఒప్పుకున్నారు. ఎందుకలా చేశారంటే జుడూం నేతలకు భయపడి వారు చేయమన్నట్టల్లా చేశామన్నారు. 'వాళ్లు చేయమంటే మాత్రం, మీ ప్రజలను, మీ అక్కల వంటి వారినీ, మీ అమ్మల వంటి వారినీ ఎలా హింసించగల్గారు?' అంటే తల వంచుకోవడం తప్ప ఏం మాట్లాడలేకపోయారు.

పత్రికల వాళ్లతో ఏం ఏం చెప్పాలో మూకా గురూజీ నేర్పించాడని జోగి చెప్పింది. ఈ మూకా గురూజీ అనేవాడు 'రాత్రి కాగానే మహిళలంతా బట్టలు తీసేసి తమ డేరాల్లో పడుకోవాలని హుకూం జారీ చేశాడు' అని కూడా జోగి చెప్పింది.

వీళ్లిద్దరికీ పోలీసులతో లైంగిక సంబంధాలున్నాయని క్యాంపుల నుంచి పారిపోయి వచ్చిన ప్రజల ఆరోపణ. జోగి భర్త కూడా ఈ విషయాన్ని నొక్కి చెప్తున్నాడు. ఈ మహిళలు మాత్రం ఈ విషయాన్ని అంగీకరించలేదు. 'మేం వండి పెట్టే వాళ్లం అంతే వండి పెట్టినందుకే మాకు చీరలు కొనిచ్చారు' అని చెప్పారు. అయితే కామరాజు అనే గ్రామ మహిళలు మాత్రం పోలీసులతో 'స్వచ్ఛందంగానే' లైంగిక సంబంధాల్లో ఉంటున్నారని ప్రజలందరితో పాటు వీళ్లు కూడా చెప్పారు.

నిజానికి ఇక్కడ స్వచ్ఛందం అనే మాటకు కొత్త అర్థాన్ని చెప్పుకోవాలి. భయాల వత్తిడికో, భ్రమల వత్తిడికో లోనయి పాలకవర్గాలు చూపించే మార్గంలో ప్రజలు నడిస్తే దాన్ని స్వచ్ఛందం అనలేం. అయితే ఎంతటి భయాల, భ్రమల వత్తిడి వచ్చినా వాటికి లొంగిపోకుండా పాలకవర్గాలు చూపించే దారిని ధిక్కరిస్తున్న ప్రజల మధ్య ఇలాంటి లొంగుబాట్లు 'స్వచ్ఛందమైనవి' గానే తోస్తాయి.

అందుకే ఈ మహిళలను ప్రజలు విపరీతంగా ఏవగించుకుంటున్నారు. "అది పోలీసులతో హోలీ ఆడింది. అంతేకాదు పారిపోదాం అని నేనంటే 'నువ్వు పోతే పో. నేను రాను. నువ్వు పోతేనేం నాకిక్కడ మంచి మంచి మగవాళ్లు దొరుకుతార'ని చెప్పింది" అని ఎంతో మధనపడ్తూ చెప్పాడు జోగి భర్త తన భార్య గురించి.

'సుక్డీ'లకు విరుద్ధంగా ఎటువంటి మహిళలను తయారు చేయదల్చుకున్నది ప్రభుత్వం? అవును మరి అది పెంపొందిస్తున్న సంస్కృతికీ, అది గొప్పలు చెప్పుకుంటున్న 'అభివృద్ధి'కీ (పర్యాటక పరిశ్రమ వగైరా) ఇటువంటి మహిళలు అవసరం కదూ!

'ఆకాశంలో సగాన్ని' పిడికిట బంధించగలరా!?

మేం ఈ పర్యటనలో వుండగానే అమరుల సంస్మరణ వారం (జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు) వచ్చింది. గ్రామ గ్రామాన అమరుల సంస్మరణ సభలు జరగసాగాయి. ఈ సభల్లో పాల్గొనే అవకాశం మాకూ వచ్చింది. మేం ఒక ఆర్.పి.సి పరిధిలో ఎండం అనే గ్రామంలో జరిగిన సభకు వెళ్లాం. ఈ వూర్లో పుట్టి, పెరిగి, ఉద్యమంలో పని చేసి అమరుడైన మనోజ్ అనే కామ్రేడ్ స్థూపాన్ని ఊరి నడి మధ్యన ప్రజలు కట్టుకున్నారు. ఆ రోజు స్థూపావిష్కరణ కూడా వుంది. సభ ప్రారంభానికి చాలా ముందుగానే మేం సభాస్థలికి చేరుకున్నాం. వర్షాకాలం కనుక చినుకులు వస్తూ పోతూ వున్నాయి. అయితేనేం ప్రజలు గుంపులు గుంపులుగా వస్తూనే వున్నారు. అలా వెయ్యిమంది జమయ్యారు. అందరూ రాగానే ర్యాలీ కోసం సన్నాహాలు మొదలయ్యాయి. వాలంటీర్లు, అందర్నీ వరుసగా నిలబెట్టి బ్యానర్లూ, ప్లకార్డులూ, జెండాలను పంచసాగారు. ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ చురుగ్గా అటూ ఇటూ తిరుగుతున్న ఒక వ్యక్తిని నేను చాలాసేపటి నుంచి గమనిస్తున్నాను. అయితే నాకు దగ్గరగా వచ్చి నోరు తెరిచి మాట్లాడితేగానీ ఆ వ్యక్తి మహిళ అని నాకర్థం కాలేదు. దాదాపు 35 ఏళ్ల వయసుంటుందామెకు. లుంగీ కట్టుకొని, చొక్కా వేసుకొని చెవులకూ, ముక్కులకూ, చేతులకూ ఆభరణాలేం లేకుండా (ఆదివాసీ మహిళలను చూస్తే మొదట మొహం కంటే మెరిసే వాళ్ల ముక్కుపోగులే కనబడుతాయి) వుండడం చూసి పురుషుడనే అనుకున్నా. ఇక ఆమె ఎవరో కనుక్కోకుండా ఉండలేనుకదా. నాలుగైదు గ్రామాలను కల్పి ఏర్పాటు చేసిన జనతనా సర్కార్‌కు ఆమె అధ్యక్షురాలని తెలిసింది.

ఆ తర్వాత రెండు చేతులూ వెనక్కు పెట్టుకుని, స్టేజీ మీద నిలబడి ఆమె ఎంతో గంభీరంగా, ఉత్తేజంగా, ఉద్వేగంగా మాట్లాడింది. కా. మనోజ్‌ను తల్చుకుంటున్నపుడు ఆమె కళ్లనీళ్లు పెట్టుకుంది. ఆ తర్వాత తమ మీద సల్వాజుడూంను రుద్దుతున్న సర్కార్ పట్ల కసిని వ్యక్తం చేస్తూ మాట్లాడింది. ఆ సల్వాజుడూంను ఓడించాల్సిన ఆవశ్యకత గురించి ఉత్తేజంగా మాట్లాడింది. ఆమె మాట్లాడుతున్నంత సేపూ నేను రెప్ప వేయలేదంటే అతిశయోక్తి కాదు. ప్రజలంతా కూడా ఆమె ప్రసంగంలో లీనమవడం గమనించాను.

సభ ముగిసాక, దాదాపు ప్రజలంతా వెనుతిరిగాక తమ వూరికి వెళ్లడానికి సైకిల్ ఎక్కబోతున్న ఆమె దగ్గరికి నేను వెళ్లి పరిచయం చేసుకున్నా. ఈ రాత్రికి మాతోనే వుండిపొమ్మనీ, మాట్లాడుకుందామని అడిగాను. ఆమె వెంటనే ఒప్పుకుంది. ఆ రాత్రి కామ్రేడ్

భీమే సాయంతో ఆమెతో మాట్లాడితే, ఆమె తన అనుభవాలెన్నింటినో చెప్పింది. ఆమె పేరు సుక్కి. ఉద్యమ ప్రారంభం నాటికి ఆమె చిన్న వయసులో వుండింది. మొదట్లో దళాన్ని చూసి భయపడేదట. త్వరలోనే ఆ భయం పోయి మహిళా సంఘం సభ్యురాలయింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుంది. కానీ భర్త మరో పెళ్లి చేసుకోవడంతో భర్త నుంచి విడిపోయింది. ఆ తర్వాత సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ఏరియా అధ్యక్షురాలైంది. ప్రస్తుతం జనతనా సర్కార్ అధ్యక్షురాలిగా వుంది. తన కార్యకలాపాల వేగం పెంచడంలో భాగంగా సైకిల్ నేర్చుకుంది. ప్రస్తుతం ఆ జనతనా సర్కార్ పరిధిలోని గ్రామాలకు ఆమె తలలో నాలుక. నేనామెను ఎన్నో ప్రశ్నలు అడిగాను. ఒక మహిళ కనుక ఆమె పట్ల ప్రజల ఆమోదం ఎట్లా వుంది? తోటి సర్కార్ కమిటీ సభ్యులు ఆమెనెలా చూస్తారు? విధి నిర్వహణలో ఆమెకు వాళ్ల సహకారం ఎలా వుంది? సర్కార్‌ను నడిపించడంలో ఆమె ఎదుర్కొంటున్న సాధక బాధకాలేంటి? ఆమె ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ఏంటి? ప్రస్తుతం వాళ్ల సర్కార్ ముందు ఎటువంటి సవాళ్లున్నాయి? ఈ ప్రశ్నలన్నింటికీ ఆమె చెప్పిన సమాధానాలు నాకు చాలానే సంతృప్తినిచ్చాయి. ఒక మహిళగా ఆమె ఎటువంటి వివక్షకూ గురికావడం లేదనిపించింది.

మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి, చదువు అనే మాట కూడా విని వుండని ఈ సుక్కి ఒక మంచి పాలనాదక్షురాలుగా ఎలా ఎదిగింది? ఎటువంటి వారిని ఉద్యమం ఎలా తీర్చిదిద్దుతోంది? సుక్కి ఒక్కర్తినేనా? ఈ గడ్డ మీద పుట్టి పెరిగిన ఎంత మంది స్త్రీలను ప్రజావిముక్తి గెరిల్లా సైనికులుగా, వైద్యులుగా, టీచర్లుగా, టెక్నీషియన్లుగా, పాలనాదక్షులుగా, వీళ్లందరినీ నడిపించే పార్టీ నాయకులుగా తీర్చిదిద్దుతోంది? పాలకవర్గాలు ఇన్నాళ్ల గడ్డిపరకలకన్నా హీనంగా చూసిన వారిని నేడు ఉద్యమం చైతన్య దీపికలుగా తయారు చేస్తోంది.

ఉద్యమం ఇలా తీర్చిదిద్దుతుంటే పాలకవర్గాలు మాత్రం ఈ మహిళల్ని మరోలా తయారు చేయాలనుకుంటున్నాయి. నీలంమడుగు గ్రామానికి చెందిన ఊరే, జోగిలను కలుస్తే చాలు పాలకవర్గాలు మహిళల్ని ఎలా మార్చదల్చుకున్నాయో అర్థం అవుతుంది.

ఊరే, జోగిలిద్దరికీ దాదాపు 20 యేళ్ల వయసుంటుంది. ఇద్దరికీ పెళ్లయింది. వీళ్లూ, వీళ్ల భర్తలూ జుడూం మొదలయ్యేనాటికి సంఘ కార్యకలాపాల్లో వున్నవారే. ఈ వూరిపై దాడి చేసిన జుడూం 19 మంది పురుషులను ఎత్తుకెళ్లింది. వీరిలో ఊరే, జోగీలిద్దరి భర్తలూ ఉన్నారు.

"ఎత్తుకపోయిన వారిని వింజరంలో పెట్టారని తెల్సింది. మా భర్తలు ఏమయ్యారో, ఎలా వున్నారో వెళ్లి చూడాలనిపించింది. పైగా కట్టుబట్టలతో ఎత్తుకుపోయారు కదా, మార్చుకోవడానికి మరో గుడ్డ లేక ఎంత ఇబ్బంది పడుతున్నారో అనిపించింది. అందుకే మేమిద్దరం కూడబలుక్కొని మొదట సంతకు వెళ్లాం. వాళ్లకు చెరో లుంగీ కొన్నాం. మంజన్ డబ్బాలు (పొగాకు వంటిది) కొన్నాం. వాటిని తీసుకొని క్యాంపుకు వెళ్లాం. మమ్మల్ని చూడగానే మా భర్తలిద్దరూ 'మేం ఎలాగోలా తప్పించుకొద్దామనుకుంటున్నాం మళ్లీ మీరెందుకు వచ్చారు వెళ్లిపోండి వెంటనే' అన్నారు. కానీ అక్కడున్న జుడూం నేతలు మాత్రం భర్తల్ని విడిచి ఎక్కడికి వెళ్తారు? మీరు కూడా భర్తలతోపాటు ఉండిపోండి. కొద్ది రోజులకు ఎట్లాగూ మీ ఊరంతా ఖాళీ అవుతుంది. అందరూ ఇక్కడికే వస్తారు' అని చెప్పారు. దానితో ఇక మేమూ క్యాంపులోనే ఉండిపోయాం'' అని చెప్పింది జోగి.

ఆ తర్వాత ఈ ఇద్దరు యువతులూ క్యాంపులో వుంటూ నేతల మాటల్ని బాగా వంటబట్టించుకున్నారు. రోజూ పోలీసులకు వండిపెట్టే వాళ్లు. వారితోనే తినేవాళ్లు. వారు ఉండే గదుల్లోనే ఉండేవారు. వీరి 'సేవల'కు మెచ్చి పోలీసులు చీరలు కొనిస్తే వాటిని చూసి వీరు మురిసిపోయారు. వీరి లొంగుబాటును చూసి కొద్ది రోజులకు వీరిని ఎస్.పి.ఒలుగా మార్చారు. ఎస్.పి.ఒలుగా మారి వీళ్లు క్రూర పెత్తనం చేశారు. స్నానాలకూ, మల, మూత్ర విసర్జనకూ తీసికెళ్లిన మహిళలను త్వరగా కానిమ్మంటూ తిట్టడం, కొట్టడం చేసేవారు. ఒక రకంగా కొద్ది రోజులు విర్రవీగారు. అయితే రెండు, మూడు వారాల తర్వాత ఈ వూరి వారంతా పారిపోయి రావాలని పథకం వేసుకున్నారు. ఊరెను కూడా రమ్మని ఆమె భర్త అడిగాడు. ఏం ఆలోచించిందో గానీ ఆమె కూడా భర్తతోపాటు పారిపోయి వచ్చింది. కానీ జోగి రాలేదు. ఆమె తల్లి క్యాంపుకు వెళ్లి కూతుర్ని బాగా తిట్టింది (ఆమె మరో కొడుకు దళంలో పని చేస్తున్నాడు) ఆ బతుకును వదిలేసి ఇంటికి రమ్మని నచ్చజెప్పింది. తల్లికి కూడా రోత పుట్టిన ఆ బతుకు ఎందుకని అనుకుందో, ఆ జీవితం పట్ల ఆమెకే రోత పుట్టిందోగానీ తర్వాత జోగి కూడా పారిపోయి వచ్చింది.

కానీ ప్రజలు వీరిద్దరినీ తమలో కల్పుకోవడానికి ఒప్పుకోలేదు. ప్రజా పంచాయితీలో వీళ్లిద్దర్ని చంపేయాలని డిమాండ్ చేశారు. అయితే చేసిన తప్పుల పట్ల పశ్చాత్తాపం చెందుతున్నారు కనుక వీరిని క్షమించమని పార్టీ ప్రజలను కోరింది.

సాధారణంగా ఇక్కడి ప్రజానీకపు ఇండ్లు చిన్నవైనా పెద్దవైనా, చుట్టూ స్థలముంటుంది. ఒక ఇంటికి ఆనుకొని మరొక ఇల్లు ఉండడం ఈ ప్రాంతంలో చూడలేదు నేను. చిన్న ఇండ్లున్న వారికి పడుకోవడానికి విడిగా పాకలుంటాయి. లేకుంటే ఇంటి ముందే వసారాలుంటాయి. పశువులకు విడిగా పాకలుంటాయి. ఇలా బతికిన వాళ్లు ఆ ఇరుకైన క్యాంపు బతుకులను ఎలా భరించగలరు?

కానీ భరించలేని ఆ బతుకునే ఇక్కడి ప్రజానీకం మీద రుద్దుతూ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇప్పటికి 50 వేల మందిని ఈ క్యాంపుల్లో నిర్బంధించింది.

ఏటెగట్ట గ్రామానికి చెందిన ఒక మహిళ మాట్లాడుతూ 'గూండాలు తాగివచ్చి రాత్రుళ్లు మా చుట్టూతా తిరిగేవాళ్లు, నిద్రపోతే ఏం చేస్తారోననే భయంతో, తెల్లవార్లూ పిల్లల్ని ముందు పెట్టుకొని కూర్చొనేవాళ్లం'' అని చెప్పింది.

బయట సమాజంలో స్త్రీలను, ఇంటా బయటా అత్యాచారం అనే భయం ప్రతి క్షణం వెంటాడుతుంది. కానీ ఇక్కడ స్త్రీలకు అటువంటి భయం ఎంత మాత్రమూ లేదు. ఆదివాసీ సంస్కృతిలో దానికసలు స్థానమే లేదు.

కానీ క్యాంపులు మహిళల పాలిట అత్యాచారాలకు, లైంగిక అభద్రతకు నిలయాలుగా మారాయి.

ముందే చెప్పుకున్నట్టు ఎస్.పి.ఓగా పని చేసి పారిపోయి వచ్చిన నీలంమడుగు గ్రామస్తురాలైన జోగి "రాత్రిపూట ఆడవాళ్లంతా బట్టలు తీసేసి టెంట్లలో పడుకోవాలని మూకా గురూజీ (జుడూం నేత) హుకూం జారీ చేశాడు'' అని చెప్పిన ఒక్కమాట చాలు క్యాంపుల్లో మహిళల పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో అర్థం కావడానికి.

దండకారణ్యంలోని కొన్ని ప్రాంతాల్లో మహిళలకు జాకెట్ వేసుకునే అలవాటు లేకుండెనట. అట్లా వేసుకోకపోవడం ఒక సాంప్రదాయం. కానీ ఉద్యమం ఈ సాంప్రదాయం మీద తిరగబడే చైతన్యాన్ని ఇక్కడి మహిళలకు ఇచ్చింది. ఇప్పుడు మహిళల్ని జాకెట్ వేస్కోవద్దు అని శాసించే ధైర్యం ఎవరికీ లేదు. అట్లా వంటికి బట్టలు కట్టుకునే సంస్కృతిని ఉద్యమం నేర్పింది. ఇప్పుడు జుడూం ఆ సంస్కృతిని ధ్వంసం చేయ పూనుకుంది.

సాంస్కృతిక విధ్వంసం

మేం ఈ పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా ఒక వూళ్లో రాత్రి బసచేశాం. అక్కడ మాకు మరికొందరు కామ్రేడ్స్ కల్సారు. పాటలూ, ఆటలూ అన్నీ బందయిపోయిన ప్రాంతంలో మేము వారం రోజులు గడిపాం కాబట్టి మాకు పాటలూ, ఆటల మీదకు మనసు పోయింది. ఆ వూరి సి.ఎన్.ఎం యూనిట్ వాళ్లను సాంస్కృతిక కార్యక్రమం ఇవ్వమని అడగాలనుకున్నాం. కానీ అది మంచి దుక్కుల కాలం. పాపం అందరూ బాగా అలసిపోయి వుంటారు కదా అనుకున్నాం. అయినా వాళ్ల ఆటపాటలు చూడాలన్న కోరిక బలంగా వుండడం వల్ల నాలుగైదు పాటలన్నా పాడమని అడిగాం. వాళ్లు సరే అన్నారు. అది వెన్నెల రాత్రి. ఊళ్లో పిల్లలంతా ఏవేవో ఆటలు ఆడుకోవడం గమనించాం. 'రోజూ రాత్రిపూట ఆడుకుంటారా' అంటే వెన్నెల ఉంటే ఆడుకుంటామని చెప్పారు. కాసేపటికి పచ్చని, ఎర్రని సి.ఎన్.ఎం దుస్తులు ధరించి ఉత్సాహంగా వచ్చింది సాంస్కృతిక దళం. ఇక ఆటపాటలు మొదలుపెట్టారు. మేం అంతకు ముందు విన్న, మాకు నచ్చిన కొన్ని పాటలను అడిగి పాడించుకొని మరీ విన్నాం, చూశాం. వాళ్లు ఆపేంతవరకు కార్యక్రమం చూడాలనుకున్నాం. పాపం అలసిపోయుంటారేమో అని జాలిపడ్డాం గానీ, వాళ్లంతా పాట పాటకూ నూతోనోత్సాహం పొందుతున్నారనిపించింది. 'ఇక చాలు' అనే ధ్యాసలో వాళ్లెవరూ లేరని అర్థమయింది. కానీ మాకే ఆకలవడం మొదలైంది. 'ఇక చాలు అన్నం తిందాం' అని మేమే అనాల్సి వచ్చింది చివరికి. అన్నం తిన్నాక మళ్లీ మొదలుపెట్టారు. మాతో వున్న మిగతా స్థానిక కామ్రేడ్సంతా కూడా దిగిపోయారు. నేనూ, మైదాన ప్రాంతం నుంచి వచ్చిన మరో కామ్రేడ్ మాత్రం ఒక ఇంట్లో పడుకొని నిద్రపోయాం. (సాంస్కృతిక కార్యక్రమం ఇవ్వమని సి.ఎన్.ఎం కామ్రేడ్స్‌ను ఎక్కువగా అడిగింది మేమిద్దరమే) నాకు తెల్లవారు జామున ఎప్పుడో మెలకువ వచ్చి చూస్తే ఆ పాటల సందడి ఇంకా వినబడుతూనే వుంది. మా టీం కామ్రేడ్స్ కూడా ఇంకా వచ్చి పడుకోలేదు. బయటకొచ్చి చూస్తే వాళ్ల ఆటపాటలను సంభ్రమంగా చూస్తున్నట్టు తెల్లని వెన్నెల.

నాకప్పుడు ఉన్నట్టుండి జుడూం బాధితులు చెప్పిన 'రాహత్ శిబిరాల' ప్రస్తావన గుర్తొచ్చింది. ఆటపాటలతో ప్రకృతి ఒడిలో పరవశించిపోయే ఈ స్వేచ్ఛా విహంగాలనా ఆ నరక కూపాల్లో నిర్బంధిస్తోంది అనిపించింది.

"మమ్మల్ని పాటలు పాడుతూ ఆడమనే వారు. మాకు రాదు అని చెప్పాం. నక్సలైట్లు వస్తే వాళ్ల ముందు ఆడుతారు కదా అనేవాళ్లు. కొందరు ఆడుతారేమో కానీ మాకు

చిన్నప్పట్నుంచీ అలవాటు లేదు అని చెప్పాం. వాళ్ల ముందు ఎలా ఆడబుద్ధవుతుంది?'' అని చెప్పిందొక మహిళ తమ క్యాంపు జీవితం గురించి చెప్తూ.

అవును మరి మనసు పురివిప్పితేనే కదా ఎవరైనా ఆడేదీ, పాడేది? ఆ దుర్భర జీవితం నుండి వాళ్లేం ఆడగలరు? పాడగలరు?

పాలకవర్గాలు, బీభత్స భయానక దమనకాండను కొనసాగించి ఇక్కడి ప్రజానీకాన్ని ఈ గడ్డ నుంచి తరిమేయాలని చూస్తున్నాయి. ప్రకృతి ఒడి నుంచీ, ఈ స్వేచ్ఛా ప్రపంచం నుండి వీళ్లను వేరు చేస్తే ఈ ఆటపాటలేం కావాలి? ఈ ఆటపాటలే నశిస్తే ఈ దేశ సాంస్కృతిక సంపదకు ఎంత పెద్దలోటు! ఎంత పెద్ద దెబ్బ!

మరి ఆటపాటలు లేని ఆదివాసీల జీవితాలు? వీరి జీవితాలు ఆటపాటలతో అల్లుకుపోయిన జీవితాలు. వీళ్ల జీవితాల్లోని పుట్టుక, పెళ్లి, చావు, పండగ, పబ్బం, సంతోషం, విషాదం, పనీ, పాటు.... ఇలా ప్రతి సందర్భంలో ఆట పాటలు విడదీయరానివిగా ఉంటాయి. ఆటపాటల నుండి విడదీస్తే వీళ్లు జీవచ్ఛవాలే!

ఈ క్యాంపు జీవితాలను ప్రజలెలా చీదరించుకుంటున్నారో క్యాంపు నుండి పారిపోయి వచ్చిన మొల్లల బండ గ్రామస్తుల మాటల్లో మరికొంత అర్థమైంది నాకు.

"ఛీ అదేం బతుకు అక్కడే తినడం, అక్కడే దొడ్డికి పోవడం. ఎక్కడ చూసినా రోత, విపరీతంగా ఈగలు, ఇక రోగాలకు కొదవే వుండేది కాదు'' అన్నాడొక దాద.

ఆదివాసీ గ్రామాలను చూడ్డం మొదలైనప్పటి నుంచీ నాకు ఒక సందేహం మొదలైంది. 'వీళ్లు ఎక్కడ మలవిసర్జన చేస్తారు' అని చాలాసార్లు అనుకున్నా. 'నాగరిక' సమాజంలోని ఏ గ్రామంలోకి ఎటువైపు నుంచి ప్రవేశించాలన్నా మొదట మల విసర్జన జోన్ దాటాల్సి వుంటుంది. గ్రామాలే కాదు మెట్రోపాలిటన్ నగరాల్లోనూ, నగర నడి మధ్యనే ముక్కుమూసుకుని గబగబా పోవాల్సిన ఇటువంటి జోన్లు ఉంటాయి. కానీ ఈ 'అనాగరిక' సమాజంలో గ్రామాలకు ప్రవేశించే ముందుగానీ, గ్రామాల మధ్యన గానీ మలవిసర్జన ఆనవాళ్లను నేనెప్పుడూ చూడలేదు. ఇటువంటి వాతావరణంలో పుట్టి పెరిగిన వాళ్లకు వందల మంది సమీప పరిసరాల్లోనే మల విసర్జన చేసే వాతావరణం ఎంత కంపరంగా వుంటుంది?

"మగవాళ్లే (ఎస్.పి.ఒ) మమ్మల్ని దొడ్డికయినా, స్నానానికయినా తీసుకుపోయేవారు. దొడ్డికెళ్తున్నా, స్నానం చేస్తున్నా ఎదురుగానే నిలబడే వాళ్లు. ఇక మాకు ఎలా వెళ్లాలనిపిస్తుంది'' ఆ జుగుప్సాకరమైన రోజులను తల్చుకుంటూ చెప్పారు మహిళలు. నేను ఈ విషయం ఓ కామ్రేడ్‌తో చెప్తే, 'ఆదివాసీ మహిళలు తోటి మహిళలు చూస్తుండగా కూడా మలవిసర్జన చేయరు. ఇక మగవాళ్ల ముందే వెళ్ల వల్సి వచ్చిందంటే సిగ్గుతో ఎంత చచ్చిపోయారో' అందామె.

ఇక్కడి మహిళలు స్నానం కూడా చాలా తీరుబడిగా చేయడం చాలాసార్లు గమనించాను. పట్టణాల్లో వలె గబ్బు గొట్టే బాత్ రూముల్లో ముక్కు మూసుకొని రెండు నిమిషాల్లో స్నానం చేసి బయటపడాల్సిన అవసరం వీళ్లకు లేదు కదా అన్పించేది వీళ్లను చూసినప్పుడు. ఇప్పుడు వీళ్లు కట్టుకుంటున్న స్నానాల గదులు కూడా శుభ్రంగా, విశాలంగా ఉండడం గమనించాను. "అందర్నీ ఒక్కసారే గుంపుగా స్నానానికి తీసుకుపోయేవాళ్లు 'తొందరగా కానియ్యాలని తిట్టేవాళ్లు. ఏం స్నానం చేస్తాం. ఏదో నీళ్లలో మునిగి స్నానం అయిందనిపించుకునే వాళ్లం'' అని చెప్పుకొచ్చారు మహిళలు.

"మేం ఒకరోజు చేపలు పట్టుకొని తెచ్చుకుంటాం, ఒకరోజు ఏవో దుంపలు తవ్వుకొచ్చుకుంటాం. ఒకరోజు ఏదో ఆకు తెచ్చి వండుకుంటాం, ఒకరోజు ఏవో కాయలు తెచ్చివండుకుంటాం. అటువంటిది ఒకరోజు ఆలుగడ్డ, మరోరోజు పప్పు ఇంతే.....ఏం తింటాం. తిండంటేనే విరక్తి పుట్టింది'' చెప్పి నవ్వాడొక దాద. అతను చెప్పిన తీరుకు మిగతా వాళ్లూ నవ్వారు.

"మేం రోజంతా ఏదో ఒక పని చేస్తూ వుంటాం. వేటకు వెళ్తాం. మరో పని చేస్తాం. అటువంటిది ఊరికే చేతులు కట్టుకొని కూర్చోవడమంటే మాకెలా ఉంటుంది? ఎప్పుడెప్పుడు పారిపోదామా? ఎలా పారిపోదామా? అని చూస్తుండేవాళ్లం' అని చెప్పాడు నీలంమడుగు గ్రామస్తుడు.

"మొదట కొన్ని రోజులు ఎండలోనే ఉండే వాళ్లం. ఆ తర్వాత టెంట్లు వేశారు. అందరూ గుంపుగా ఒకటే టెంట్లో ఇరుక్కుని, ఇరుక్కొని ఉండేవాళ్లం. భార్యా భర్తలు వుంటే వాళ్లకు విడిగా టెంట్లు ఉండేవి. అవి ఎలా ఉంటాయంటే ఒకటే పెద్ద టెంటును మధ్యలో పాలిథిన్ షీట్లు అడ్డం పెట్టి నాలుగు భాగాలు చేస్తారు. ఏ భాగంలో చిన్నగా మాట్లాడుకున్నా మిగితా మూడు భాగాల వారికీ వినబడుతుంది'' అని చెప్పారు.

పొడియం దూలేకు తల్లీ, తండ్రీ, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు (ఉండేవారు అనాలేమో). తల్లి గంగినీ, తమ్ముడు నరేష్‌నూ అతని భార్యనూ జుడూం ఎత్తుకుపోయింది. మరో తమ్ముడు దళ సభ్యుడు. ప్రస్తుతం తండ్రీ తనూ ఇద్దరే వుంటున్నారు.

సల్వాముత్తికి ఇద్దరు అబ్బాయిలూ, ఒక అమ్మాయి. ఆమె భర్తా, ఒక అబ్బాయీ జుడూంలో చేరారు.

తండ్రి చనిపోయిన కోవాసి మూకాల్‌కు తల్లి, నల్గురు తమ్ముళ్లు, ఒక చెల్లి. ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లిన ఇద్దరు తమ్ముళ్లు ప్రస్తుతం జుడూంలో ఉన్నారని తెల్సింది. ఎత్తుకెళ్లారా, వాళ్లే కల్సారా అన్నది తెలియదు. మరో తమ్ముడిని వూరి మీద దాడి చేసినపుడు ఎత్తుకెళ్లారు. ముగ్గురు తమ్ముళ్లు దూరమయ్యాక దోర్నపాల్‌లో 9వ తరగతి చదువుతున్న నాల్గవ తమ్ముడినైనా రక్షించుకుందామని వెళ్లి అతన్ని తీసుకొచ్చాడు. అయితే ఆ తమ్ముడు, తల్లిని తీసుకుని మరీ జుడూంలోకి పారిపోయాడు. ప్రస్తుతం మూకాల్, అతని చెల్లీ ఇద్దరే మిగిలారు.

మడకం తిరుపో తండ్రిని జుడూం ఎత్తుకెళ్లింది. ఆ తర్వాత భయపడి ఆమె తల్లీ, అన్న ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయారు. ప్రస్తుతం తిరుపో, ఆమె తమ్ముడు ఇద్దరే ఇక్కడ వున్నారు. వీరిని కూడా రమ్మని తల్లీ, అన్నా అడిగారు. కానీ వీళ్లు వెళ్లదల్చుకోలేదు.

కూరా రాజాల్ తమ్ముణ్నీ, చెల్లినీ ఎత్తుకెళ్లారు. తర్వాత తండ్రి వెళ్లి జుడూంలో కలిసాడు. ప్రస్తుతం తల్లీ, తాను ఇద్దరే మిగిలారు.

కోవాసి లచ్చి కొడుకు ఐతాల్‌ను కూలికి వెళ్లి వస్తుంటే పోలీసులు ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత అతను వచ్చి తన భార్యనూ, చెల్లెండ్లనూ, నాయనమ్మను తీసుకెళ్లాడు. అలా వెళ్లడానికి తిరస్కరించిన లచ్చీ, ఆమె భర్త ప్రస్తుతం ఇద్దరే మిగిలారు.

సామల కన్నా భార్య భయపడి తలదాచుకోను పుట్టింటికి వెళ్లింది. అక్కడి నుండే జుడూంలో కల్సింది. ఇతన్ని కూడా రమ్మని పిల్చింది కానీ ఇతను వెళ్లలేదు.

ఇలా ఈ గ్రామస్తులెవర్ని తడిమినా ఆప్తులకు దూరమైన ఒక దుఃఖ తరంగం మనల్ని తాకుతుంది. ఈ వూరి జనాభా వెయ్యిమంది అయితే, దాదాపు 600 మంది జుడూంలో ఉన్నారు. అంటే ఎన్నెన్ని దుఃఖ గాథలు వినగలం!

ఇటువంటి గాథలు మణికుంట గ్రామంలోనూ తక్కువేం లేవు.

ఆటపాటలతో, పనీ పాటులతో, తూనిగల్లా విహరించే బాలలకూ ఈ క్యాంపులు అత్యంత దుర్భరంగా మారాయి. ఏటెగట్టె గ్రామానికి చెందిన ఒక అయిదేళ్ల బాలుడ్ని క్యాంపులో ఎలా వుంది అనడుగుతే 'ఛీ' అన్నాడు మొఖం వికారంగా పెట్టి.

ఇలా చెప్పుకుంటూ పోతే జుడూం మూలంగా ప్రజల సాంస్కృతిక జీవనం ఎంతగా విధ్వంసానికి గురవుతుందో అర్థమవుతుంది.

వేదనలూ, వియోగాలూ, గర్భశోకాలు

సల్వాజుడూం దెబ్బకు గురైన ఏ గ్రామాన్ని చూసినా ఇక్కడి ప్రజానీకం సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో సాధిస్తున్న అభివృద్ధి విధ్వంసం అవుతున్న తీరు స్పష్టంగా అర్థమవుతుంది. అందుకే సల్వాజుడూంను 'సర్వం విధ్వంసం'గా అభివర్ణిస్తున్నారు. అయితే గగన్‌పల్లి గ్రామస్తులను కల్సినపుడు మాత్రం కుటుంబ సంబంధాలు కూడా విచ్ఛిన్నమవుతున్న తీరు కలత పెట్టింది.

ఈ వూర్లో ఒక్క కుటుంబం కూడా విచ్ఛిన్నానికి గురికాకుండా మిగల్లేదంటే అతిశయోక్తి కాదు. తమ కుటుంబ సభ్యులను 'జుడూం' ఎత్తికెళ్లిందో, తామే 'స్వచ్ఛందంగా' కల్సారో తెలియని స్థితిలో కొందరు, జుడూం దెబ్బకు పారిపోయినవాళ్లు ఎక్కడో ఒకచోట క్షేమంగా ఉన్నారో, జుడూం కోరలకు చిక్కారో తెలియని స్థితిలో కొందరు, ఎత్తుకెళ్లిన వారిని క్యాంపుల్లో పెట్టారో, చంపేశారో తెలియని స్థితిలో కొందరు, క్యాంపుల్లో వున్న ఎంత మంది తమ కుటుంబ సభ్యులు తమకు వ్యతిరేకంగా ఎస్.పి.ఒలుగా మారారో తెలియని స్థితిలో అందరూ.....ఉన్నారు.

ఈ మారణకాండలో ప్రభుత్వం ఆదివాసీలకు వ్యతిరేకంగా ఆదివాసీలను నిలబెడుతున్నదని చెప్పుకుంటున్నాం. అయితే ఇలా చెప్పుకోవడం ఎంత మాత్రమూ సరిపోదని ఈ గ్రామవాసులను చూశాక అన్పించింది. ఎందుకంటే అది భర్తలకు వ్యతిరేకంగా భార్యలనూ, తల్లిదండ్రులకు వ్యతిరేకంగా బిడ్డలనూ, అన్నలకు వ్యతిరేకంగా తమ్ముళ్లనూ, అక్కలకు వ్యతిరేకంగా చెల్లెల్లను నిలబెడుతున్నదని అర్థమయింది.

ఈ పర్యటన క్రమంలో కోంట దళ సభ్యులంతా నాకు సన్నిహితమయ్యారు. జుడూం విధ్వంసాన్ని చూసి వికలమవుతున్న మనసును ఓదార్చింది వీరందరి సాన్నిహిత్యమే. వచ్చీరాని భాషతో తిప్పలు పడుతున్న నన్ను చూసి నవ్వుతూ, నవ్విస్తూ ఉండేవాళ్లు. వీరిలో భీమాల్, ముత్తాల్ అనే దళ సభ్యులు నాకు మరింత చేరువయ్యారు. అందరికంటే భీమాల్‌తో నా పరిచయం ఎక్కువ. ఎందుకంటే అతనే నా అపాయింట్‌మెంట్‌కు వచ్చాడు. నన్ను మిగతా టీం దగ్గరకు తీసుకెళ్లే క్రమంలో 6,7 గంటలు నన్ను వెనుక కూర్చోబెట్టుకొని ఎగుడు దిగుడు దారిలో సైకిల్ తొక్కాడు. ఇక ముత్తాల్ దళంలో అందరికంటే చిన్నవాడు (16 ఏళ్లు), దళమంతటిలోనూ బడి చదువు చదివిన (6వ తరగతి) ఒకే ఒక్కడు, మితభాషి. బహుశా అందరికంటే చిన్నవాడు అవడం వల్లనేమో నాక్కొంచెం ముచ్చటేసేది తనను చూస్తే.

ఖాళీ సమయాల్లో తనతో ఎక్కువగా మాట్లాడేదాన్ని. అయితే రెండు మూడు రోజుల తర్వాత తెలిసింది భీమాల్, ముత్తాల్ ఇద్దరూ అన్నదమ్ములని. అంతేకాదు వారిద్దరి వ్యక్తిగత జీవితాల్లోనూ సల్వాజుడూం కల్లోలం రేపిందనీ.

వీళ్ల తల్లిదండ్రులకు 6 గురు పిల్లలు -ఇద్దరమ్మాయిలు, నల్గురబ్బాయిలు, పెద్దబ్బాయి జోగాల్‌నూ, ముత్తాల్‌నూ, కూతురు ఎంకిలను మాత్రం బళ్లో చేర్చారు. జుడూం మొదలయ్యేనాటికి జోగాల్ (10వ తరగతి) ముత్తాల్ (6వ తరగతి) కోంటలో చదువుతుండే వాళ్లు. భీమాల్ రెండేళ్ల క్రితం మిలీషియాలో చేరాడు. సల్వాజుడూం ఇటువైపు ప్రారంభం కాకముందే జుడూం గురించీ, దాన్ని ఓడించడానికి మరింత సంఘటితం కావాల్సిన అవసరం గురించీ, పార్టీ చేపట్టిన ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ఇంతలో అతని కుటుంబాన్నీ జుడూం కాటేసింది. కోంటలో తమ పాఠశాల ఉపాధ్యాయుడు ఇంటికి ఏదో పని మీద వెళ్లిన జోగాల్‌ను జుడూం గూండాలు ఎత్తుకుపోయారు. ఇతను పార్టీ సానుభూతిపరుడు. ఈ విషయం తెల్సిన ముత్తాల్ తనను కూడా ఎత్తుకపోకముందే జాగ్రత్తపడి వెంటనే వూరికి వచ్చాడు. తర్వాత దళంలో చేరాడు. జోగాల్‌ను కొద్ది రోజులు ఎర్రబోరు శిబిరంలో పెట్టారని తెల్సింది. తర్వాత కోంటలో పెట్టారని తెల్సింది. ఆ తర్వాత అతని ఆచూకీ తెలియదు. ఇక వీళ్ల తల్లిదండ్రులు తమ వూరిని కాల్చేశాక మిగితా పిల్లలను తీస్కొని, వీళ్లిద్దరూ వారిస్తున్నా వినకుండా ఎపికి వెళ్లారు. ప్రస్తుతం జుడూంలో ఉన్నారని తెల్సింది. వీళ్లు 'స్వచ్ఛందంగా' కల్సారా? జుడూం ఎత్తుకెళ్లిందా? అన్నది తెలియదు.

ఇటువంటి గాథలు ఈ గ్రామానికి చెందిన ఏ కుటుంబాన్ని తట్టినా విన్పిస్తాయి.

కర్నం రామాల్ మిలీషియాలో పని చేస్తున్నాడు. ఇతని భార్య గంగి - చంటి బిడ్డ తల్లి. ఆమె ఒరిస్సా రాష్ట్రంలో వున్న బంధువులింటికి వెళ్తే, అక్కడ పట్టుకొని కోంట క్యాంపులో పెట్టారు. తర్వాత రామాల్ తల్లీ, తండ్రీ, చెల్లీ, తమ్ముడూ, అక్కా, అన్నా అందరూ జుడూంలో కల్సారు.

సోయెం ఆదె ఒక్కగానొక్క కొడుక్కు 10 సం॥రాల వయసు. ఈ గొడవల బారిన పడకుండా వుండడం కోసం ఆ కొడుకును ఎపిలో వున్న ఆమె ఆడబిడ్డ దగ్గరికి పంపింది. కానీ అక్కడ నుండి ఆ పిల్లవాడినీ, అతని అత్తనూ పట్టుకెళ్లారు. ఆ తర్వాత సోయెం ఆదె భర్తను కూడా పట్టుకెళ్లారు. ఇప్పుడా భర్తా, పిల్లవాడు ఉన్నారో లేదో కూడా ఆమెకు తెలియదు.

పోయేవారు. ఇట్లా రోజూ కొంత మంది మహిళల్ని పంపేవాళ్లు. ఎవర్నీ తీసుకురావడం లేదని నానా దుర్భాషలాడే వాళ్లు, 'మీ మొగుళ్ల నక్సలైట్లలో కల్సారే' అని తిట్టేవాళ్లు. ఇలా నెల రోజులు నరకయాతన భరించి, ఆ తర్వాత వీరంతా తమ బిడ్డలతో సహా పారిపోయి వచ్చారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో గాథలు. ఈ ప్రజల వేదనలూ, వియోగాలూ, గర్భశోకాలూ చరిత్ర గర్భంలో ఉత్తినే కల్సిపోతాయా? విస్ఫోటనాలై చరిత్రను మలుపుతిప్పకుండా వుంటాయా?

వెట్టి కామాల్ తండ్రి దేవాల్‌ను సంత నుంచి ఎత్తుకెళ్లి క్యాంపులో పెట్టారు. ఆ తర్వాత అతను వచ్చి, తన భార్యనూ, ఇద్దరు మనవరాళ్లనూ (కామాల్ బిడ్డలు) తీసుకొని, కామాల్‌కు చెప్పకుండా క్యాంపుకు వెళ్లాడు. ఎర్రబోరు క్యాంపులో కొద్ది రోజులున్న తర్వాత ఈ నల్గురినీ చంపేశారు. తనను కన్న తల్లిదండ్రులనూ, తను కన్న బిడ్డల్ని కోల్పోయిన కామాల్ మానసిక వేదనను అంచనా వేయగలమా?

కట్టాం జోగికి అయిదుగురు అమ్మాయిలూ, ముగ్గురు అబ్బాయిలు. వారు ఎ.పికి కూలీకి వెళ్లి తిరిగి వస్తుండగా నల్గురు అమ్మాయిలనూ, ఒక అబ్బాయినీ ఎత్తుకెళ్లారు. అయిదుగురు బిడ్డలకు దూరమైన ఆమె అంతరంగంలోకి తొంగి చూసే ధైర్యం ఎవరికుంటుంది?

మాడివి జోగాల్ తమ్ముడు దూలాల్ ఒరిస్సా పారిపోయాడు. అక్కడి నుండే అతన్ని ఎత్తుకుపోయారు. వారం రోజులు క్యాంపులో వుంచి ఆ తర్వాత చంపేశారు.

సోడి సింగాల్ కూతురు గంగి (15)ని ఎత్తుకుపోయి ఎర్రబోరు క్యాంపులో పెట్టారు.

కట్ట గంగి భర్తనూ, కూతురునూ ఎత్తుకుపోయారు. వాళ్లేం అయ్యారో ఇప్పటికీ తెలీదు.

ఇదే గ్రామానికి చెందిన 35 మందిని ఎపికి కూలీకి వెళ్లి వస్తుండగా ఎత్తుకెళ్లారు. ఇందులో 20 మంది అమ్మాయిలే. ఎవరికీ పెళ్లి కాలేదు. వీళ్లంతా ఏమయ్యారో ఇప్పటికీ తెలియదు.

ఇక ఇటువంటి గాథలు ఈ స్థాయిలో కాకపోయినా అన్ని వూర్లలో వినబడుతాయి.

ఏటెగట్ట గ్రామానికి చెందిన పొడియం భీమాల్, 'స్వచ్ఛందంగా' కల్సాడు జుడూంలో. తన భార్యనూ, ముగ్గురు పిల్లల్నీ తీసుకెళ్లాడు. అయితే 10 ఏండ్ల ఒక బిడ్డ మాత్రం నాయనమ్మ దగ్గరే వుండిపోయింది. ఇక్కడ విశేషంగా చెప్పుకోవాల్సిన విషయమేమిటంటే అంతకు ముందే భీమాల్ తల్లినీ, తమ్ముడినీ ఎత్తుకుపోయి క్యాంపులో పెడ్తే, వాళ్లు సకల ప్రయత్నాలు చేసి పారిపోయి వచ్చారు. తల్లీ, తమ్ముడూ ఈసడించి వచ్చిన బతుకును భీమాల్ 'స్వచ్ఛదంగా' ఎన్నుకున్నాడు.

గోర్ఖా గ్రామస్తుడైన మడకం ఐతాల్‌కు రెండేళ్ల క్రితం పెళ్లయింది. భార్య కోవాసి అడిమే. ఈమె చుట్టాలింటికి వెళ్లి వస్తుంటే ఎర్రబోరు దగ్గర పట్టుకొని క్యాంపులో పెట్టారు. ఇప్పుడు ఆమెను క్యాంపులో ఒక ఎస్.పి.ఒ పెళ్లి చేసుకున్నాడు.

ఇక్కడ ఇప్పగూడెం గ్రామానికి చెందిన కోవాసి కన్ని గురించి కూడా చెప్పుకోవాలి. ఈమె కె.ఎ.ఎం.ఎస్ గ్రామ కమిటీ సభ్యురాలు. వీరి గ్రామంలోని 9 కుటుంబాలు తప్ప మిగితావన్నీ జుడూంలో కల్సిపోయాయి. కన్నికి ఇద్దరు అన్నలు, ఇద్దరికీ పెళ్లిళ్లు అయి, పిల్లలు పుట్టి కుటుంబాలు విడిపోయాయి. ఈమెకు 20 యేళ్లు, అవివాహిత. ఆమె తల్లిదండ్రులూ, ఒక అన్న కుటుంబం జుడూంలో చేరిపోయారు. మరో అన్న కుటుంబం మాత్రం జుడూంలో చేరేది లేదని చెప్పి ఎపికి వెళ్లిపోయింది. కన్ని మాత్రం నీలంమడుగు గ్రామస్తురాలైన తన చిన్నమ్మతో కల్సి వుంటోంది. మోయగలిగినంత ధాన్యమూ, చేతిలున్న పైసలు పట్టుకొని వూరు విడిచిందీమె. ఆ తర్వాత వాళ్ల వూరును తగులబెట్టేశారు. జుడూంలో చేరిన ఈమె అన్న, దర్భ ఘటన (జుడూం సభ్యులు వెళ్తున్న ట్రాక్టర్‌ను దర్భ అనే గ్రామ ప్రాంతంలో నక్సల్స్ పేల్చివేయగా 26 మంది జుడూం సభ్యులు చనిపోయారు)లో చనిపోయాడు. తల్లిదండ్రీ, వదినా, పిల్లలు మాత్రం ఇంకా క్యాంపులోనే వున్నారు. అటు తల్లిదండ్రుల దగ్గరికి గానీ ఇటు ఎపిలో వున్న అన్న దగ్గరికి కానీ వెళ్లాలనిపించదా అనడిగితే పుట్టి పెరిగిన గడ్డను వదిలి ఎక్కడికీ వెళ్లేది లేదని చెప్పిందామె.

ఎస్.పి.ఒగా పని చేసి తిరిగి వచ్చిన జోగి గురించి ఇక్కడ మరోసారి చెప్తాను. మేం ఆమె భర్తతో మాట్లాడాం. క్యాంపు నుంచి వచ్చేనాటికి జోగి గర్భవతి. ఆ గర్భంతో తనకేం సంబంధం లేదంటున్నాడతను. అంతేకాదు ఆమెను భార్యగా స్వీకరించడానికే అతను సిద్ధంగా లేడు. ఏదైనా ఆమె పశ్చాత్తాప పడుతోంది కనుక కల్సుండమని మేం నచ్చజెప్పాం. పోలీసులతో ఏ సంబంధం లేదన్న జోగి మాటను కొట్టిపడేస్తూ, 'ఏ సంబంధమూ లేకుంటే పోలీసులు చీరలెందుకు ఇచ్చినారనీ, పోలీసులతో తన భార్య హోలీ ఎలా ఆడిందనీ' ప్రశ్నించాడు. అంతేకాదు రోజూ రాత్రి పూట పక్కలో నుంచి లేచి వెళ్లి ఎంతో సేపటికి గానీ వచ్చేది కాదనీ, ఎక్కడికెళ్లావంటే మూత్రానికీ, దొడ్డికీ కూడా వెళ్లొద్దా అని విసుక్కునేదనీ, తనతో విముఖంగా ఉండేదనీ, తను పారిపోయి వెళ్దామంటే ఒప్పుకోలేదనీ, గాయపడిన తన హృదయాన్ని మాముందు పరిచాడు. ఇంతగా విచ్ఛిన్నమయిన వీళ్లిద్దరి సంబంధాన్ని పునరుద్ధరించడం ఎంత కష్టం? అంతేకాదు, ఈ జోగి సోదరుడు దళంలో పని చేస్తున్నాడు. జుడూం జోగిని ఎస్‌పిఒగా మార్చి ఆమె సోదరుడికి వ్యతిరేకంగా నిలబెట్టింది.

జుడూం ఒకవైపు కుటుంబ సంబంధాలను విచ్ఛిన్నం చేస్తూ మరోవైపు అవే సంబంధాలను తన సర్వం విధ్వంసం పథకానికి ఉపయోగించుకుంటున్నది. ఎలాగంటే, అది గ్రామాల

మీద దాడులు చేసినపుడు సాధారణంగా పురుషులను ఎత్తుకుపోయి క్యాంపుల్లో నిర్బంధిస్తోంది. ఇక తాము వెళ్లకపోతే తమ భర్తలను ఏం చేస్తారోననే భయంతోనో, మంచో చెడో అందరం ఒకచోటే ఉందాం అనే ఆలోచనతోనో, కొంత మంది మహిళలు తట్టా బుట్టా సర్దుకొని వెళ్తున్నారు. అలాగే ఈడొచ్చిన తమ బిడ్డలను ఎత్తుకుపోయిన సందర్భంలో కడుపు తీపిని చంపుకోలేక తల్లిదండ్రులు మిగతా కుటుంబాన్ని తీసుకెళ్తున్నారు (ఇలా వెళ్లడాన్ని స్వచ్ఛందంగా జుడూంలో కల్వడంగా ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది). కన్న తల్లుల కడుపు తీపిని సహితం తమ మారణకాండకు ఎలా ఉపయోగించుకున్నారో ఏటెగట్ట గ్రామ మహిళలను కల్సినపుడు తెలిసింది.

ఈ గ్రామంపై దాడి చేసి ఇండ్లను తగులబెట్టి దొరికిన 74 మందిని ఎత్తుకుపోయారు. అందులో ముగ్గురు పురుషులు, మిగతా వాళ్లంతా మహిళలూ, పిల్లలు. వీళ్లందరినీ క్యాంపులో నిర్బంధించి బాగా కొట్టారు. ఆ తర్వాత మిగితా గ్రామస్తులకు నచ్చజెప్పి క్యాంపులకు తీసుకురావడం కోసం రోజూ కొందరు మహిళల్ని వూరికి పంపేవారు. అయితే ఆ మహిళలతో పాటు వారి పిల్లలను పంపేవారు కాదు. పిల్లలను క్యాంపులోనే ఉంచేవారు.

“వీళ్లు వచ్చి మమ్మల్ని కూడా రమ్మని బతిమిలాడే వాళ్లు. క్యాంపుల్లో బాగుంటుందనీ, మంచి తిండి పెడ్తున్నారనీ, ముందు ముందు అందరూ క్యాంపులకు పోవాల్సిందేనట అనీ, ఇండ్లు కట్టిస్తారట అనీ ఏవేవో చెప్పేవాళ్లు. అయినా మేం వాళ్ల మాటలను వినలేదు. ఒక్కరం కూడా జుడూంలో చేరలేదు'' గర్వంగా చెప్పిందొక మహిళ.

“ఏం చెయ్యాలి? మేం అట్లనే చెప్పేవాళ్లం. మేం తిరిగి వెళ్లకుండా ఉందామంటే క్యాంపులో ఉన్న బిడ్డలు గుర్తొచ్చేవాళ్లు. అందుకే వాళ్లు చెప్పమన్నట్టు చెప్పేవాళ్లం. మేం ఎవ్వరినీ తీసుకుపోకపోతే మమ్మల్ని ఏం చేస్తారో అని భయపడే వాళ్లం. అదీగాక ఆడవాళ్లమే ఆ క్యాంపుల్లో ఉండాలంటే మాకు భయమయ్యేది. గూండాలు తాగి వచ్చి రాత్రుళ్లు మా చుట్టుపక్కలనే తిరిగే వాళ్లు. నిద్రబోతే ఏం చేస్తారోననే భయంతో తెల్లవార్లు పిల్లల్ని ముందుబెట్టుకొని కూర్చునే వాళ్లం. అందుకే మా మగవాళ్లు కూడా క్యాంపుకు వస్తే కొంచెం ధైర్యంగుంటదని అనుకున్నం'' అన్నది క్యాంపు నిర్బంధాన్ని అనుభవించిన ఒక మహిళ.

తమ భర్తలు రాకపోయినా, తమతోటి వారు రాకపోయినా క్యాంపులో అమ్మ కోసం ఏడ్చే తమ పిల్లలు గుర్తొచ్చి, కన్నపేగును కాదనుకోలేక సాయంత్రానికి వీరు తిరిగి క్యాంపుకు

ప్రజలకు పనికిరాని చట్టాలూ, ప్రసారమాధ్యమాలు

చట్టాలూ, ప్రసారమాధ్యమాలు రాజ్యానికి కొమ్ముకాస్తాయని ప్రత్యేకంగా చెప్పుకోవల్సిన అవసరం లేదు. అయితే అవి ప్రజలకోసమే ఉన్నట్టుగా భ్రమింప చేయడానికి ప్రయత్నాలు చేస్తాయి. కానీ దండకారణ్యంలో అలాంటి భ్రమింపచేసే ప్రయత్నాలు కూడా కానరావడం లేదు.

ఈ విషయం గేడపాడు గ్రామస్తులను కలిసినప్పుడు బలంగా అనిపించింది.

గేడపాడు ముకుంతోము గ్రామంలోని ఒక వీధి వంటిది. ఇక్కడ 18 ఇండ్లు వుండేవి. వీళ్లంతా ముందు జాగ్రత్తగా ఫిబ్రవరి నెలలోనే ఊరు ఖాళీ చేసారు. వస్తు సామాగ్రిని కూడా భద్రపర్చుకున్నారు. ఊరికి 20 నిమిషాల దూరంలో ఆరు పాకలు వేసుకొని వీళ్లంతా వాటిల్లోనే సర్దుకొని ఉంటున్నారు. జూలైలో ఈ పాకల మీద జుడూం దాడి చేసింది. అయితే పోలీసులు రావడం దూరం నుంచే గమనించి అందరూ పరుగులు పెట్టారు. కానీ మాడివి మూయే అనే చంటిబిడ్డ తల్లి బిడ్డను ఎత్తుకొని పరుగెత్తలేక ఆ బిడ్డతో సహా దొరికిపోయింది. ఆమె పెద్ద కొడుకు 20 ఏండ్ల దేవాల్ కూడా దొరికిపోయాడు. కుంజం కోసి అనే మహిళ పరుగెడుతూ పడిపోయింది. లేచి మళ్లీ పరుగెత్తే ప్రయత్నంలో ఆమె కూడా దొరికి పోయింది.

ఇలా నలుగురు మనుషులను పోగొట్టుకున్న గేడపాడు గ్రామస్తులు తమ తాత్కాలిక నివాసాన్ని సహితం వదిలేసి మరోచోటికి తరలి వెళ్లారు. ఇది జరిగిన మూడవ రోజే మేము వీరిని కలిసాం.

'పరుగెడుతూ పరుగెడుతూ నా కోడలు పడిపోయింది. యాయో, యాయో (అమ్మా, అమ్మా) అని తనకంటే కొంచెం ముందు పరుగెడుతున్న నన్ను పిలిచింది. కానీ ఎక్కడి అమ్మ! ఆగుతే నేను కూడా దొరికి పోతానని ఆగకుండా పరుగెత్తాను. ఇంతలో ఆమె దొరికిపోయింది' అని కుంజం కోసి అత్త ఎంతో ఆవేదనగా మాతో చెప్పింది. కోడల్ని రక్షించుకోలేకపోయిన నిస్సహాయత ఆమె ఆవేదనను మరింత పెంచినట్టుంది.

ఈ పర్యటనకంటే ముందూ, పర్యటనలో భాగంగా ఎన్నో ఇటువంటి సంఘటనలు విన్నప్పటికీ అవన్నీ కొద్ది నెలల క్రితం జరిగినవి. కానీ మూడు రోజుల క్రితమే ఈ వూరికి చెందిన నలుగురి వ్యక్తుల్ని పోలీసులు ఎత్తుకుపోయారనే విషయం నన్ను తీవ్రంగా

విచ్ఛిన్నమవుతున్న సమిష్టి జీవనం

కుటుంబ సంబంధాలే కాదు సామాజిక సంబంధాలు కూడా ఎంతగా దెబ్బతింటున్నాయో! సమిష్టి అనేది ఆదివాసీ సమాజానికి ఒక జీవధాతువు. ఆదివాసీ సమాజాన్ని నడిపిస్తోన్న ఒక చలన సూత్రం. ఉత్పత్తి, పంపిణీ, కష్టం, సుఖం, సంతోషం, దుఃఖం... ఇవన్నీ ఇక్కడ సమిష్టిగానే ఉంటాయి.

కానీ ఇప్పుడు ఒక గ్రామంలోని కొందరు ప్రజలు జుడూంలోకి (స్వచ్ఛందంగానో, బలవంతంగానో) వెళ్తే, మరికొందరు ఎపికో ఒరిస్సాకో వెళ్తే, ఇంకొందరు ఈ ప్రాంతంలోనే ఇతర గ్రామాల్లో ఉన్న తమ బంధువుల దగ్గరకు వెళ్తున్నారు. మిగిలినవారు కూడా ఒకచోట కలిసికట్టుగా ఉండలేని పరిస్థితి. ఎందుకంటే అనుకూలంగా ఉండే చోటు (అనుకూలమంటే ఇప్పుడు ముఖ్యంగా ఇల్లు కనబడకుండా గుప్తంగా ఉండగలిగే చోటు) ఒకే దగ్గర దొరకక పోవడం వల్ల అక్కడో రెండు మూడు ఇండ్లు, ఇక్కడో రెండు మూడు ఇండ్లు వేసుకుంటున్నారు. ఇలా గ్రామాలూ, కుటుంబాలూ చెల్లా చెదురవుతుంటే సమిష్టి జీవనం ఎలా ఉనికిలో వుంటుంది?

జుడూం ఈ ప్రజలను ఎన్నెన్నో సామాజిక సంబంధాల నుండి బలవంతంగా విడగొడ్తోంది. వీళ్లు తమ ఇరుగు, పొరుగునూ, బంధువులనూ, శ్రేయోభిలాషులను, స్నేహితులనూ, సన్నిహితులనూ వదిలి ఎక్కడికో తరలిపోవాల్సి వస్తోంది. ఇలా వీళ్లు ఎన్నో అనుబంధాలకూ, మమకారాలకూ, ఆప్యాయతలకూ, ప్రేమలకూ, ఉద్వేగాలకూ శాశ్వతంగా దూరం కావల్సి వస్తుంది. ఒక్క మనుషులతోనేనా ఈ అనుబంధాలూ, మమకారాలు? తాము పుట్టి పెరిగిన వూరితో, తాము కట్టుకున్న ఇంటితో, తాము శ్రమించిన భూమితో, తాము తిరుగాడిన చెట్టూ చేమలతో, తాము ఈత కొట్టిన వాగు వంకలతో ఏర్పర్చుకున్న అనుబంధాలూ, మమకారాలూ, భావోద్వేగాలు..... వీటన్నింటి నుండి ఈ జనం బలవంతంగా వేరు చేయబడ్తున్నారు.

కామ్రేడ్స్ మంగి, ముత్తిల కుటుంబం గురించి విన్నపుడు ఈ విషయం నాకు బలంగా అన్పించింది. వీళ్లు మిలీషియాలో పని చేస్తున్నారు. ఇద్దరూ దగ్గర బంధువులు కూడా. మంగి, ముత్తికి స్వయాన మేనత్తే. మా పర్యటనలో వీళ్లిద్దరూ మాకు రక్షణగా ఉన్నారు. క్యాంపు నుంచి పారిపోయి వచ్చిన వారితో మేం మాట్లాడిన పలు సందర్భాల్లో కామరాజు అనే గ్రామస్తుల

ప్రస్తావన వచ్చింది. వీళ్ల సల్వాజుడూంలో చురుగ్గా పాల్గొంటున్నారనీ, ఎస్పీవోలుగా మారి క్యాంపుల్లోని ప్రజలను హింసిస్తున్నారని చెప్పేవారు. అలా 'కామరాజు' నాకు బాగా పరిచితం అయ్యాక మంగి, ముత్తిలు కూడా కామరాజు వూరివాళ్లే అని తెలిసింది. మేం నీలంమడుగు గ్రామస్తులను కలవడానికి వెళ్లినపుడు ముత్తి వాళ్ల నాన్న (మంగికి అన్న) లచ్చాల్ కల్సాడు. వీళ్ల ముగ్గురితో మాట్లాడాన్నేను.

వీళ్ల వూరిలో మొదట జనవరిలో జుడూం మీటింగ్ జరిగింది. 'పనిగుండ' గ్రామస్తులు ఈ మీటింగ్ చేశారు. వీళ్లు అన్ని గ్రామాలూ జుడూంలో చేరిపోతున్నాయనీ, మీరు కూడా అందరూ చేరాలనీ, ఉద్యమం త్వరలో అంతరించి పోతుందనీ ఇలా అవాకులూ చెవాకులూ ప్రచారం చేశారు. వారం తర్వాత కోంటలో జరిగే మీటింగుకు అందరూ రావాలనీ, అక్కడికి మంత్రి కూడా వస్తాడనీ చెప్పి వెళ్లారు. కోంటలో జరిగిన ఆ మీటింగ్‌కు పురుషులంతా సంఘం నేతలతో సహా వెళ్లారు. ఒక్క లచ్చాల్ కుటుంబం మాత్రమే వెళ్లలేదు (వీళ్లు అయిదుగురు అన్నదమ్ములు). అలాగే గ్రామ మిలీషియా కూడా వెళ్లలేదు. మీటింగుకు వెళ్లిన వారిని ఇక క్యాంపులోనే వుంచేశారు. ఒక వారం తర్వాత మహిళలు కూడా అన్నీ సర్దుకొని పిల్లల్నీ, ముసలివాళ్లనూ తీసుకొని వెళ్లిపోయారు. మంగి, ముత్తి తప్ప మిగితా మిలీషియా సభ్యులు కూడా వెళ్లారు. వాళ్లంతా అటు వెళ్లిపోయినపుడు ఈ ఒక్క కుటుంబం ఊర్లో వుండలేక వూరు వదిలి నీలంమడుగు గ్రామస్తుల దగ్గరికి వచ్చేశారు. అయితే ఎపికి వెళ్లి వస్తుండగా లచ్చాల్ తమ్ముడు కన్నాను పట్టుకొని క్యాంపులో పెట్టారు. ఇతను దర్భ ఘటనలో చనిపోయాడు. అసలు ఇతన్ని పట్టుకున్న విషయంగానీ, చనిపోయిన విషయంగానీ, ఇతను చనిపోయిన వారం రోజులకు క్యాంపు నుంచి పారిపోయి వచ్చిన వాళ్లు చెప్తేగాని వీళ్లకు తెలియదు. అట్లా ఈ కుటుంబం తమ వూరిని వదిలేసి, తమ పరిచితులను వదిలేసి కొత్త ప్రదేశంలో, అపరిచితుల మధ్య బతుకుతున్నది. తమ సహచరులంతా లొంగిపోయినా మంగి, ముత్తిలిద్దరూ ధైర్యంగా జుడూంకు ఎదురు నిలిచి పోరాడుతున్నారు. 'మీ వూరంతా వెళ్లిపోయినపుడు మీక్కూడా వారితో కల్సిపోవాలనిపించలేదా?' అనడిగితే 'ఎలా వెళ్తాం? ఈ సర్కార్ మాకేదో చేస్తుందంటే ఎలా నమ్ముతాం? ఏ నమ్మకంతో వెళ్తాం? చావైనా బతుకైనా మేం ఇక్కడే వుంటాం' అన్నాడు లచ్చాల్.

తన వూరి వాళ్లంతా అలా లొంగిపోవడాన్ని అతను ఈసడించుకున్నాడు. 'వాళ్లంతా వుంటే మేం అదే వూర్లో వుండి పోరాడే వాళ్లం. ఇప్పుడొక్కళ్లం ఏం చేస్తాం. ఇలా వూరు

వదలాల్సి వచ్చింది. ఊరుగాని వూరుకు రావాల్సి వచ్చింది' అన్నాడు ఆవేదనగా.

ఇలా మనుషుల్ని ఎక్కడికక్కడ విడగొడ్తూ సమిష్టి జీవనం ద్వారా, సామాజిక సంబంధాల ద్వారా పొందగలిగే ఒక జీవన వికాసాన్ని జుడూం అడ్డుకుంటోంది.

ప్రపంచాన్ని గ్లోబల్ కుగ్రామంగా మార్చాలంటే మనుషుల మధ్య దూరాన్ని పెంచడం, అడ్డుకట్టలు కట్టడం పాలవర్గాలకు అవసరం కదూ!

ఆ రోజుకు సరిగ్గా వారం అయిందని చెప్పింది.

'ఇంత పసి గుడ్డును తీసుకొని సెంట్రీకెందుకు వెళ్లావూ?' అనడిగితే 'పనుల కాలం అందులోనూ జుడూం జరుగుతున్న కాలం కనుక, శాయశక్తులా అందరం పనుల్లో, రక్షణలో భాగం పంచుకోవాల్సిందే' అని మాట్లాడిందామె.

నాతో మాట్లాడుతూనే స్నానం చేయించి బిడ్డను తుడిచి ఎత్తుకొని పది నిమిషాల్లోనే మళ్లీ సెంట్రీకి బయల్దేరుతుంటే. ఇలా పసి బిడ్డలను వీపుకు కట్టుకొని జుడూంపైకి విల్లునెక్కు పెడుతున్న మహిళలు ఎంత మంది వుంటారో అన్పించింది. అవును మరి ఆ బిడ్డలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వాలంటే జుడూంను ఓడించడం తమ తక్షణ కర్తవ్యమని వీళ్లకు స్పష్టమైంది అనుకున్నా.

మేం ముకుంతోము గ్రామస్తులను కలువడానికి వెళ్తుంటే సెంట్రీ రక్షణలో పొలాలు దున్నుకుంటున్న ప్రజలు కనబడ్డారని ముందే చెప్పాను. ఇలా అన్ని గ్రామాల్లోనూ కొన్ని భూములను వదిలేసినా మరికొన్ని భూములను ప్రతిఘటనకు సిద్ధపడ్తూ దున్నుకుంటున్నారు.

అంతేకాదు మిలీషియా, ప్రజలు కల్సి బృందాలు, బృందాలుగా ఏర్పడి పలుచోట్ల మాటుగాస్తూ ఆంబుష్‌లు చేస్తూ జుడూంతో తలబడ్తున్నారు. లోతట్టు గ్రామం నుంచి కూడా మిలీషియా వచ్చి తక్షణం జుడూం ప్రమాదం వున్న గ్రామాల రక్షణ బాధ్యతలో భాగం పంచుకుంటున్నారు. అందువల్ల మా పర్యటనలో మాకు లోతట్టు ప్రాంతం నుంచి వచ్చిన మిలీషియా సభ్యులు కొన్నిసార్లు ఎదురుపడ్డారు. ఈ గ్రామాల ప్రజలకు మనోధైర్యాన్నిస్తూ వారితో కల్సి ఆంబుష్‌ల వంటి ప్రతిఘటన చర్యల్లో పాల్గొంటున్నారు. మిలీషియా, ప్రజలు చేస్తున్న ఈ ప్రతిఘటన జుడూం వేగంగా విస్తరించకుండా అడ్డుకుంటోంది.

మేం ఈ పర్యటనలో వుండగానే యాదృచ్ఛికంగా 'ఎర్రబోరు' ఘటన జరిగింది. ఈ ఘటనలో పి.ఎల్.జి.ఎకు చెందిన ప్రధాన, ద్వితీయ బలగాలు 100 మంది పాల్గొంటే - దాదాపు 600 మంది మిలీషియా, సంఘ సభ్యులూ పాల్గొన్నారు. ఈ దాడిలో 33 మందిని చంపారు. వీరంతా ఎస్.పి.ఒలూ, జుడూంలో చురుకైన పాత్ర వహిస్తున్న ప్రజా వ్యతిరేక శక్తులు. ఇందులో ఇద్దరు మాత్రం అమాయకులనీ వారిని చంపకుండా ఉండాల్సిందని దక్షిణ బస్తర్ డివిజనల్ పార్టీ సమీక్షించింది. అందుకు బహిరంగ క్షమాపణలూ కోరింది.

కలతపెట్టింది. వాళ్లను ఏం చేసారో? ఎన్ని చిత్రహింసలు పెడుతున్నారో? మనమేం చేయలేమా? వాళ్లను రక్షించలేమా? పదే పదే అవే ఆలోచనలు.

నాకప్పుడు హెబియస్ కార్పస్ అనే ఒక చట్టం గుర్తొచ్చింది. మాయం చేసిన వ్యక్తులను 24 గంటల లోపల తన ముందు హాజరుపర్చాలని కోర్టు ఆదేశించవచ్చు ఈ చట్టం ప్రకారం. ఈ చట్టాన్ని ఎవరైనా, ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు అని ఈ చట్టమే చెబుతుంది. ఈ చట్టం చేసే న్యాయాన్యాయాల సంగతి కాసేపు పక్కన పెడుదాం. కానీ అసలు ఈ చట్టాన్ని ఇప్పుడు ఉపయోగించుకోగలమా. చుట్టూ మోహరించిన ఈ సల్వాజుడూం చక్ర బంధం నుంచి బయటపడి కోర్టు గుమ్మంలో అడుగుపెట్టగలమా? ఒకవేళ ఎలాగోలా అడుగుపెట్టినా ఛత్తీస్‌గఢ్‌లోని ఏ న్యాయవాది అయినా సల్వాజుడూంకు వ్యతిరేకంగా బాధితుల తరఫున పిటీషన్ వేయగలరా? ఒకవేళ వేసినా ఆ తర్వాత ఇక్కడి ప్రభుత్వం వారిని బతకనిస్తుందా? ఇలా పరిపరి విధాల ఆలోచనలు.

హెబియస్ కార్పస్ ఒక్కటే కాదు పోలీసుల మీద కిడ్నాప్ కేసు పెట్టవచ్చు, చట్టవిరుద్ధంగా కస్టడీలో పెట్టారని పోలీసులను కోర్టు బోను ఎక్కించవచ్చు. ఇంకా మరెన్నో రకాలుగా పోలీసులను కోర్టుకు ఈడ్వవచ్చని చట్టాలు చెప్తాయి. కానీ కనీసం ఈ చట్టాలను వినియోగించుకునే హక్కు బాధితులకు లేనపుడు, ఈ చట్టాలు ఎంత నిష్ప్రయోజనమైనవి? ఎన్నోసార్లు కలిగిన ఈ భావన ఈ సారి మరింత బలంగా కలిగింది.

నాకు పత్రికలు కూడా గుర్తొచ్చాయి. ఇట్లా పోలీసులు ఓ నలుగుర్ని ఎత్తుకుపోయారని పత్రికలకు ప్రకటన ఇస్తే.... అని ఆలోచన వచ్చింది. ఇస్తే మాత్రం అవి ప్రచురిస్తాయా అని వెంటనే అనుకున్న. అంధ్రప్రదేశ్ లాంటి చోట్ల పత్రికల్లో ఇలాంటి వార్తలు తరచూ చూస్తుంటాం. ఈ వార్తలు మనుషుల్ని బతికించినా, బతికించలేకపోయినా కనీసం రాజ్య క్రూరత్వాన్నయినా ప్రజలకు అర్థం చేయిస్తాయి. కానీ ఇక్కడ ఇన్ని ఘోరాలు, ఇన్ని దహనాలూ, ఇన్ని హత్యలూ, ఇన్ని అత్యాచారాలు, ఇన్ని మాయాలు జరుగుతుంటే ఒక్కటన్నా పత్రికల్లో చోటు చేసుకుందా?

పత్రికలు ప్రజల పక్షం వహిస్తాయనీ, ప్రజల వాణిని వినిపిస్తాయనీ, ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తాయని అప్పుడప్పుడు పత్రికాధిపతులూ, పత్రికల్లో పనిచేసే వారూ చెప్తుంటారు. కానీ అవి పూర్తిగా అసత్యమని తెలియని వాళ్లెవరూ లేరు. పాలకవర్గాల మధ్య వుండే వైరుధ్యాల వల్లనే అప్పుడప్పుడు పత్రికలు కొన్ని నిజాలను వెలుగులోకి తెస్తుంటాయన్నది వేరే సంగతి.

ఇక్కడ సల్వాజుడూం మొదలుపెడుతున్నప్పుడే ప్రభుత్వం ప్రసార, ప్రచార మాధ్యమాలను తన అదుపులోకి తీసుకుంది. ప్రభుత్వం మాటను కాదని స్వతంత్రంగా వ్యవహరించడం అనేది పత్రికలకు వాటి స్వభావరీత్యానే వుండదు. కనుక ఇక్కడ పత్రికలన్నీ ప్రభుత్వానికి విధేయతను ప్రకటిస్తున్నాయి.

నక్సల్స్ సమస్యపై ప్రతిపక్ష పాలక పక్షాలన్నింటిలో ఏకీభావమే వున్నది కనుక సల్వాజుడూం ఘోరాలేవీ కనీసం వెలుగుచూడ్డం లేదు.

ఈ నలుగురు బతికుంటే ఎప్పుడో శిబిరాల్లోంచి పారిపోయి వస్తారు. లేకుంటే ఇంక వీరి ఆచూకీ ఎన్నటికీ దొరుకదు.

ఏ చట్టాలూ, ఏ ప్రచార, ప్రసార సాధనాలూ వారి ఆచూకీని కనుక్కోవడానికి ఆసక్తిని చూపవు. ప్రజా ఉద్యమ చరిత్రనే వీళ్లను తనలో నిలుపుకోవాలి.

సల్వాజుడూంను ఓడిస్తాం

నేను మొదట ఉరుముల శబ్దానికి భయపడి పరుగులు తీసిన నీలంమడుగు గ్రామస్తుల గురించి చెప్పాను. కాలకుండా మిగిలిపోయిన వస్తువులను తీసుకోవడానికి భయపడుతున్న ముకుంతోము గ్రామస్తుల గురించీ చెప్పాను. అయితే ఇది ఒక పార్శ్వం మాత్రమే.

భయంతో దాక్కుంటున్న, భయంతో పారిపోతున్న, భయంతో లొంగిపోతున్న ప్రజానీకం మధ్యనే తెగించి పోరాడుతున్న ప్రజానీకమూ ఇక్కడ కనబడుతుంది. బీభత్సానికి భయపడి మొదటదాక్కున్న, పారిపోయిన ప్రజలు క్రమంగా తేరుకుని ప్రతిఘటనకు దిగుతున్నారు. జుడూం బలవంతంగా ఎత్తుకపోయి శిబిరాల్లో బంధించిన వారు కూడా పారిపోయి వచ్చి ఉద్యమంలో భాగమవుతున్నారు.

మేం వెల్లుం గ్రామానికి వెళ్తూ మార్గమధ్యంలో ఒక వూరిలో ఆగాం. మేం ఆగిన చోటుకు పక్కనే ఉన్న ఒక ఇంటిని చూపిస్తూ 'ఈ ఇంటి వాళ్లు ఎవరూ లేరా?' అని పక్కింటి ముసలావిడను అడిగింది కా. కన్ని. దానికా ముసలావిడ ఆ ఇంటతను దున్నడానికి వెళ్లాడనీ, ఇంటామె సెంట్రీకి వెళ్లిందని చెప్పింది. 'అరె ఆమె బిడ్డను కన్నదని విన్నానే అప్పుడే సెంట్రీకి వెళ్లిందా?' అని అడిగింది మళ్లీ కన్ని, 'అవును వెళ్లింది' అని చెప్పిందా ముసలావిడ.

'బిడ్డను కని వారం రోజులైనా కాలేదనుకుంటా అప్పుడే సెంట్రీకి వెళ్లింది చూడూ' అంది నాతో కా. కన్ని, ఆశ్చర్యం నుండి ఇంకా తేరుకోలేదామె.

నేనైతే దిగ్భ్రాంతి చెందాను 'వారం కూడా కాలేదా?' అన్నాను నమ్మలేనట్టు.

ఆ తర్వాత 11 గంటల సమయంలో ఆ మహిళ సెంట్రీ నుండి హడావుడిగా వచ్చింది, పసిబిడ్డను ఎత్తుకొని.

'ఏంటీ సెంట్రీ అయిపోయిందా?' అని నేనడిగితే, 'లేదు పాపకు స్నానం చేయించడానికి వచ్చాను. మళ్లీ వెంటనే వెళ్లిపోవాలి' అందామె.

'ఉదయం సెంట్రీకి వెళ్లిన బ్యాచ్ సాయంత్రానికే తిరిగి వస్తారు' అని కన్ని చెప్పింది నాతో. గబగబా బిడ్డకు స్నానం చేయిస్తున్న ఆ మహిళ దగ్గరికి వెళ్లి 'పాపపుట్టి ఎన్ని రోజులయింది?' అనడిగాను.

అందించింది. సాధ్యమైనంతగా వైద్య బృందాలను ఈ ప్రాంతంలో తిప్పుతూ ప్రజలకు వైద్య సేవలను అందిస్తోంది. ఈ పునరావాస కార్యక్రమం అంతా కూడా ఒక ప్రణాళికాబద్ధమైన కృషి ద్వారా జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా కమిటీలు ఏర్పడుతున్నాయి.

ఉద్యమం తాను స్వయంగా సాయం అందించడమే గాక ఇక్కడి ప్రజలకూ, ఇతర ప్రాంతాల్లోని ప్రజలకూ, ఉద్యమాలకూ కూడా బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఫలితంగా ఇక్కడ జుడూం బారిన పడని గ్రామాలు బాధితులను విశేషంగా ఆదుకుంటున్నాయి. ఉదాహరణకు నీలంమడుగు గ్రామస్తులకు, సమీప ఐదు గ్రామాల ప్రజలు ఆహార సామాగ్రి, గిన్నెలు, బట్టలు, డబ్బులు, పనిముట్లు ఇచ్చి తమ వంతు సాయం చేశారు. ఇటువంటి సహాయం అన్ని గ్రామాల ప్రజలూ చేస్తున్నారు. ఇంతేకాదు అనేక గ్రామాలు (అన్ని గ్రామాలు అనాలేమో) బాధితులకు ఆశ్రయమిస్తున్నాయి. నేను ముందే చెప్పినట్టు బండడు గ్రామం, కొత్త చెరువుకు చెందిన **34** కుటుంబాలకు ఆశ్రయమిచ్చింది. ఇండ్లనిచ్చింది, భూములనిచ్చింది, దున్నుకోను పశువులనిచ్చింది. 'ఇలా మీరు మరో గ్రామానికి ఆశ్రయమిస్తే మీకు భూములు తగ్గిపోతాయి కదా, ఈ సంవత్సరం మీకు తక్కువ పంట వస్తుంది కదా' అని నేనడిగితే 'అయినాసరే ఈ కష్టకాలాన్ని మేం సమిష్టిగా ఎదుర్కొంటాం' అనే భావాన్ని ప్రజలంతా వ్యక్తం చేశారు.

కొన్ని గ్రామాల్లో, కొన్ని ఇండ్లనే జుడూం కాల్చివేసిన సందర్భాల్లో ఆ కుటుంబాల వారికి నష్టపోని మిగితా అన్ని కుటుంబాలూ సాయం చేస్తున్నాయి. అంతేగాక చాలా మంది ప్రజలు తమ గ్రామాలను వదిలేసి అడవిలో వుంటున్న పరిస్థితిలో జుడూం దాడికి సులభంగా గురయ్యే అవకాశం వున్న భూముల్ని వదిలేసి, కొంచెం సురక్షితం అనుకున్న భూములను మాత్రమే దున్నుకుంటున్నారు. అయితే ఈ భూములను, నీది, నాది అనే బేధం లేకుండా అందరూ కల్సి దున్నుకుంటున్నారు. దాడిలో కొందరు పశువులను పూర్తిగా కోల్పోతే కొందరికి మాత్రం కొన్ని దక్కాయి. ఉన్న పశువులతోనే అందరూ దున్నుకుంటున్నారు.

బయట సమాజంలో సర్వం కోల్పోయామని చేతులు చాచి అర్థిస్తే, సాయంకన్నా పొందే ఈసడింపులే ఎక్కువుంటాయి. కానీ ఇక్కడి ప్రజానీకం బాధితులను అక్కున చేర్చుకుంటున్న తీరు ఉత్తేజకరమైనది. ఆదివాసీ సంస్కృతిలోని సమిష్టి తత్వానికి, ఉద్యమం అందిస్తోన్న చైతన్యం తోడవడం వల్ల ఈ సుహృద్భావ వాతావరణం సాధ్యమైంది.

అయితే 'అమాయక ఆదివాసులపై నక్సల్స్ విచక్షణారహితంగా హత్యాకాండకు పాల్పడ్డారని' సి.పి.యం నేతలతో సహా పలువురు మాట్లాడారు.

నేను గోర్ఖా గ్రామస్తుల దగ్గర ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఒక దాద (అన్న) ఆవేశంతో వూగిపోయాడు. 'ఎవరు ఆదివాసీలు? వాళ్లు ఆదివాసీలా? ఆదివాసీలయితే ఇక్కడ మాతో కల్సి వుండాలి. శత్రువు దిక్కు పోయినవారు ఆదివాసీలెట్లా అవుతారు? ఇటువంటి వాళ్లను చంపాల్సిందే! అంతెందుకు నేను కూడా పోయిన ఆదాడికి. నేను కూడా చంపిన' అన్నాడు. అతని మాటలకు మిగితా వాళ్లంతా ఆమోదయోగ్యంగా తలూపారు.

ఈ దాడి గురించి ఒక కామ్రేడ్ నాతో మాట్లాడుతూ "మొదట పార్టీ, దాడిలో పాల్గొనబోయే మిలీషియా, సంఘ సభ్యులతో 'ఎవరినీ చంపొద్దు, అందరినీ బంధించి తీసుకురావాలి. అందులో నుండి ముఖ్యమైన వారిని మాత్రమే చంపాలి' అని చెప్తే, 'క్యాంపులో ఉంటున్నవారు పోలీసులతో కల్సి దాడులకు వస్తున్నారు. మమ్మల్ని కొడుతున్నారు, చంపుతున్నారు. మా ఇండ్లను తగులబెడ్తున్నారు అటువంటి వాళ్లను చంపకుండా ఉండాలా? అట్లయితే మీరే చేసుకోండి దాడి, మేమెవ్వరమూ రాము' అని ఆవేశపడ్డారు. అయితే పార్టీ 'జుడూంలో చురుగ్గా పాల్గొంటున్న వాళ్లను చంపుదాం కానీ అందర్ని చంపొద్దు' అని నచ్చజెప్పింది'' అని చెప్పింది.

క్యాంపుల దుర్భర జీవితాన్ని అనుభవించి పారిపోయి వచ్చిన వాళ్లు ఈ దాడిలో చాలా మందే పాల్గొన్నారు. వారు ఈ దాడిలో మరింత కసిగా వ్యవహరించారని ఈ దాడిలో పాల్గొన్న ఒక కామ్రేడ్ చెప్పాడు. అంటే క్యాంపుల పట్లా, క్యాంపుల్లో ప్రజలను హింసించే ఎస్.పి.ఒల పట్ల ప్రజలకు ఎంత కసి వుందో అర్థం చేస్కోవచ్చు.

ఈ ఒక్క దాడిలోనే కాదు, జుడూంను తిప్పికొట్టడంలో భాగంగా పార్టీ నాయకత్వం వహిస్తోన్న ప్రతి ప్రతిఘటనా పోరాటంలో ఇక్కడి ప్రజానీకం చురుగ్గా పాల్గొని కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. అంతేకాదు మిలీషియా స్వతంత్రంగా అనేక ప్రతిఘటనా చర్యలను విజయవంతం చేస్తోంది. తమ అడవులనూ, సంపదనూ, అసలు తమ ఉనికిని కాపాడుకోవాలంటే ప్రతిఘటన తప్ప ఇంకే మార్గం లేకుండా పోయింది వీళ్లకు. అందుకే తెగించి ప్రతిఘటిస్తున్నారు.

ఈ ప్రతిఘటన, పొందుతున్న ఈ విజయాలూ అంతిమ విజయం పట్ల సందేహాలున్న ప్రజలను కూడా ఉత్తేజపరుస్తున్నాయి, విశ్వాసాన్ని కల్పిస్తున్నాయి. ఫలితంగా మరికొంత మంది క్యాంపుల నుంచి పారిపోయి వచ్చి ప్రతిఘటనలో భాగం అవుతున్నారు.

ఈ ప్రతిఘటన కేవలం ఇక్కడి ప్రజానీకాన్నే కాక, దేశవ్యాప్తంగా విప్లవ ప్రజానీకాన్ని ఉత్తేజపరుస్తూ, అంతిమ విజయం పట్ల విశ్వాసాన్ని మరింతగా పెంపొందిస్తున్నది.

ఇలా దేశ విప్లవ ప్రజానీకాన్నందరినీ తమ పోరాటం ద్వారా ఉత్తేజపరుస్తున్న ఈ ప్రజలు, అణచివేత ప్రతిఘటనకే దారితీస్తుందన్న చారిత్రక సత్యాన్ని మరోసారి ఆవిష్కరిస్తున్నారు.

విధ్వంసం నడుమనే పునర్నిర్మాణం

బయట సమాజంలో తమ ఇండ్లు కాలిపోయాయనో, వరదలొచ్చి కొట్టుకు పోయాయనో చెప్తూ సహాయం కోసం దైన్యంగా అర్థించే మనుషులు మనకు తరచూ తారస పడుతుంటారు. ప్రకృతి వైపరీత్యాల (అవి చాలా వరకు ప్రభుత్వాల సృష్టే) వల్ల సర్వస్వమూ కోల్పోయినా ప్రజలకు ప్రభుత్వాలు ఎటువంటి పునరావాసం కల్పించకపోవడం వల్ల వారికి భిక్షమెత్తుకోవడం తప్ప మరో మార్గం లేకుండా పోతోంది.

కానీ ఇక్కడ జుడూం దాడిలో సర్వస్వమూ కోల్పోతున్న ప్రజలు ఈ విధ్వంసం నడుమనే ఈ అల్లకల్లోలం నడుమనే, ఈ యుద్ధ సీమలోనే పొందుతున్న పునరావాసం చెప్పుకోతగినది. అతి పెద్ద యంత్రాంగాన్ని కలిగిన బూర్జువా సర్కార్ తన ప్రజలకు ఎన్నడూ కల్పించని పునరావాసాన్ని, ఆ సర్కార్ దాడిని ఎదుర్కుంటూనే బీజ ప్రాయంలో వున్న జనతనా సర్కార్లు ఇక్కడి ప్రజలకు కల్పించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయి.

తమ వూరు కాలిపోయాక, సగం కాలిన ధాన్యాన్ని మూటగట్టుకొని, నీలంమడుగు గ్రామస్తురాలైన మాడ్కె కుటుంబం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిందని ముందే చెప్పుకున్నాం. అయితే వారికి అక్కడ ఏ పనీ దొరకలేదనీ, తీస్కెళ్లిన ధాన్యం అయిపోయి, వారం రోజులకే ఆ కుటుంబం తిరిగి వచ్చిందని కూడా చెప్పుకున్నాం. కానీ వట్టి చేతులతో తిరిగొచ్చిన మాడ్కె కుటుంబం ఆకలితో చచ్చిపోలేదు. అడుక్కునీ తినడం లేదు. మరి ఎలా బతుకుతున్నది?

సర్వం కోల్పోయిన ముకుంతోము గ్రామస్తులు కొద్ది రోజులు కుండల్లో వండుకొని, డొప్పల్లో తిన్నారని చెప్పుకున్నాం. మరి ఆ తర్వాత?

నీలంమడుగు గ్రామం తగులబడగానే వెంటనే ఉద్యమం (పార్టీ, జనతనా సర్కార్) బాధితులందరికీ తక్షణ సాయం కింద బియ్యం, పప్పు, బట్టలు, డబ్బులు అందచేసింది. అప్పటికి మాడ్కె కుటుంబం ఎపిలో ఉంది. అయినప్పటికీ ఎపి నుండి తిరిగి రాగానే ఆమె కుటుంబానికి కూడా ఈ సాయం అందింది. విధ్వంసానికి గురైన అన్ని గ్రామాల బాధితులకూ అటువంటి సాయం అందింది. ఏదో ఒకసారి ఇన్ని బియ్యమూ, అన్ని డబ్బులూ బాధితుల మొహాన కొట్టి, బూర్జువా సర్కార్‌లా వూరుకుండి పోలేదు ఇక్కడి ఉద్యమం. తక్షణ సాయం అందించాక మళ్లీ విడతలు, విడతలుగా ఈ సాయం అందించింది (బహుశా అందిస్తూనే వుందేమో). తర్వాత టెంట్లు, దుప్పట్లు, గిన్నెలు, వ్యవసాయ పనిముట్లు, మందులు వగైరాలు

అవును, ఈ పూర్లన్నీ మళ్లీ ఊపిరి పోసుకుంటాయి. శత్రువు పాలిటి మృత్యుకుహరాలుగా మారుతాయి. విముక్తి ప్రాంతానికి ఆహ్వానం పలుకుతాయి. ఇంత విధ్వంసం నడుమ కూడా ఈ ప్రజలు భవిష్యత్ పట్ల గొప్ప ఆశలను కల్గిస్తున్నరు. తాము నిర్మించబోయే చరిత్రలో భాగం కమ్మని అత్యంత ఆత్మవిశ్వాసంతో దేశ ప్రజలందరికీ పిలుపునిస్తున్నారు. ఆ పిలుపును అందుకోవడమే దేశ ప్రజల ముందున్న కర్తవ్యం.

ఇతర ప్రాంతాల్లోని ఉద్యమాలు కూడా బాధితులకు సహాయం అందించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ప్రజలకు నిలువనీడ లేకుండా చేసిన ఈ ప్రభుత్వం పునరావాసాన్ని అడ్డుకోవడం కోసం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి బయటినుండి ఎటువంటి సాయమూ అందకుండా చేస్తోంది. నిర్బంధమే లేకుంటే ఈ పునరావాస కార్యక్రమం నిస్సందేహంగా మరింత మెరుగ్గా ఉండేది.

ఎవరికొచ్చిన ఆపదనైనా సమిష్టిగా ఎదుర్కోవాలనే చైతన్యం వ్యక్తిగత ఆస్తి ఉనికిలో ఉండని సమాజంలో మాత్రమే సాధ్యమవుతుంది. ఆ సమాజాన్ని ఈ ప్రాంతంలో - పరిపూర్ణంగా కాకపోయినా - మనం ఇప్పుడే చూడొచ్చు.

ఈ ఊళ్లన్నీ మళ్లీ ఊపిరి పోసుకుంటాయి

మేం చింతగుప్ప గ్రామ సమీపంలో రహస్యంగా వేసుకున్న పాకలన్నింటినీ కలియ తిరుగుతున్నప్పుడు ఒక పాకలో నివాసముంటున్న కోయనేంద్ర గ్రామస్తులు తటస్థపడ్డారు. అప్పటికి గాని తెలియలేదు కోయనేంద్ర గ్రామం కూడా జుడూంకు ఆహుతి అయిందనీ, కోయనేంద్ర వాసులు కూడా చెట్టుకొకరూ, పుట్టకొకరు అయ్యారని.

'కోయనేంద్రను కూడా కాల్చేశారా' రెండు, మూడుసార్లు అడిగాను నేను.

నా మాటల్లోని ఆవేదన అందరికీ అర్థం అయివుంటుంది కానీ, ఆ ఆవేదనలోని ప్రత్యేకత ఎవరికీ అర్థమయ్యే అవకాశం లేదు.

నా దృష్టిలో కోయనేంద్రకు ఒక ప్రత్యేకత వుంది. నేను గతంలో డికెలోని కొన్ని వూరి పేర్లను వినే వుంటాను, కానీ ఏ వూరి పేరు గుర్తులేదు. నాకు మొట్ట మొదటిసారి గుర్తున్న వూరి పేరు కోయనేంద్రనే. ఎందుకంటే నేను ఎ.ఒ.బి (ఆంధ్రా-ఒరిస్సా బార్డర్) నుండి డికెకు వస్తున్నప్పుడు మాకు కోయనేంద్రలోనే అపాయింట్‌మెంట్ వుండే. మూడు రోజుల ప్రయాసతో కూడిన నడకలో కోయనేంద్ర ఎప్పుడెప్పుడు వస్తుందా అనుకుంటూ వచ్చాను. 2006 జనవరి 1వ తేదీన రాత్రి 8 గంటలకు కోయనేంద్ర చేరుకున్నాం. ఆ వూర్లో మేము కలవాల్సిన వ్యక్తిని కలిసాం. అతను మమ్మల్ని కాసేపు కూర్చోమని చెప్పి మాదగ్గర నుండి వెళ్లిపోయాడు. బాగా అలసిపోయి వున్న నేను నెగడు పక్కనే వేసిన మంచంలో కూర్చున్నా. దగ్గరికి వచ్చిన కొందరు గ్రామస్తులకు చేతులు కలిపాను, పేర్లు అడిగాను. అంతకు మించి వాళ్లతో మాట్లాడే ఓపిక ఎంత మాత్రమూ లేకపోయింది. అలాగే మంచంలో ఒరిగాను. మరు నిమిషంలోనే గాఢ నిద్రలోకి వెళ్లిపోయినట్టున్న. బహుశా ఓ అరగంట తర్వాత వెళ్లాలంటూ మా టీం సభ్యులు నిద్రలేపుతే కానీ నాకు మెలకువ రాలేదు. ఎంతమంచి నిద్ర! అది కొత్త వూరు అన్న స్పృహగానీ, నా చుట్టూ కొత్త మనుషులు వున్నారన్న స్పృహగానీ లేకుండా, ఎంత గాఢంగా నిద్రపోయానో అనుకున్న. అలసిన నన్ను ఆ వూరు తన ఒడిలోకి తీసుకొని సేద తీర్చినట్టనిపించింది. ఆ తర్వాత మరో 10 నిమిషాలు నడిచి క్యాంపుకు చేరుకున్నాం.

దాదాపు 30,40 మంది కామ్రేడ్స్ మాకు అక్కడ చేతులు కలిపారు. అంతమంది దండకారణ్యం కామ్రేడ్స్‌ను నేను మొదటిసారి కల్సింది ఆ వూర్లోనే. అంతేకాదు అక్కడే

కామ్రేడ్ గౌతమ్ (ఎ.ఒ.బి ఎస్.జడ్.సి.ఎంగా పనిచేస్తూ ఇటీవల అమరుడయ్యాడు) వాళ్ల టీం కూడా కలిసింది. వాళ్లంతా దండకారణ్యంలో తమ పనుల్ని ముగించుకొని ఎ.ఒ.బికి తిరిగి వెళ్తూ మాకు అక్కడ తారసపడ్డారు. బాగా ఆకలి వేస్తుండటంతో కిట్లు దించుకొని మేం వెంటనే కిచెన్‌కు వెళ్లాం. కిచెన్ దగ్గర కనీసం 40,50 నీళ్ల బిందెలు నన్ను ఆకర్షించాయి. ఆ బిందెలు నాకు ఆ వూరి ప్రజల సహకారాన్ని అర్థం చేయించాయి. 'నీళ్లెక్కన్నుంచి తెస్తున్నారు' అని అడిగితే వూళ్లోని బోరింగ్ నుంచి ప్రజలే తెస్తున్నారని తెలిసింది. 'అబ్బా ఇంత పెద్ద క్యాంపుకు సరిపడా నీళ్లను ప్రజలే తెస్తున్నారా' అని ఆశ్చర్యపోకుండా ఉండలేకపోయాను.

ఆరాత్రి వేడి వేడి అన్నం తిని నెగడు పక్కన వెచ్చగా పడుకొని గౌతమ్, జయ (గౌతమ్ సహచరి)ల కబుర్లు వింటూ నిశ్చింతగా నిద్రలోకి జారుకున్నా.

ఆ మరుసటి రోజు ఆ వూరి ప్రజలు కావిళ్లు వేసి నీళ్లు తేవడం, కూరగాయలు తదితర సామాన్లు తేవడం చూస్తూనే వున్న. పశ్చిమ బస్తర్‌లో సల్వాజుడూం ఎంత బీభత్సంగా సాగుతున్నదో కామ్రేడ్ గౌతమ్ నాకు ఆ వూళ్లోనే వివరించాడు. సల్వాజుడూం బీభత్సకాండ గురించి నేను మొదటిసారి వినడం అది.

అదే రోజు సాయంత్రం నాతో వచ్చిన టీం సభ్యులంతా వెనుతిరిగి పోతే, నేను మరొక టీంతో నా గమ్యస్థానం వైపు సాగిపోయాను. అప్పుడు మాతో వున్న బరువులన్నీ కోయనేంద్ర ప్రజలు మోసుకొచ్చారు వేరే వూరి వరకు. అట్లా దండకారణ్యంలో ప్రజల సహకారం ఎలా వుంటుందో నాకు కోయనేంద్ర అర్థం చేయించింది.

ఆ తర్వాత నాకు ఎన్ని వూర్లు తారసపడ్డా డి.కెలో నన్ను మొదటిసారి అక్కున చేర్చుకున్న వూరుగా కోయనేంద్ర మాత్రం నా మనసులో ముద్రించుకుపోయింది. అటువంటిది ఇప్పుడా వూరు, వూరుకాకుండా పోయిందంటే, బూడిద కుప్పలా నిర్జీవంగా మారిందంటే, చాలా బాధవేసింది. అయితే ఆ బాధలోనూ సంతోషాన్ని మిగిల్చిన విషయం ఏంటంటే, ఆ వూరి ప్రజలు ఒక్కరు కూడా జుడూంలో చేరలేదన్నది.

ఉద్యమాన్ని తమలో పొదువుకున్న ఇటువంటి ఎన్ని వూర్లని సల్వాజుడూం విచ్ఛిన్నం చేసిందో, అనిపించింది నాకు ఆ రోజు. వూర్లను కాల్చేసినా, కూల్చేసినా ప్రజలు ఉద్యమం వైపే వున్నారు. ఈ ప్రజలు తప్పక మళ్లీ ఈ వూర్లకు ఊపిరి పోస్తారు. ఈ వూర్లను మళ్లీ నిలబెడుతారు.